జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP  సంపుటి : 1  సంచిక: 97  ఆదివారం 31 ఆగస్టు – 2025  పేజీలు : 8  వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు..

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు



హైదరాబాద్, ఆగస్టు 30(సందేశం టైమ్స్) : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది.

అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో...

## కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న సీఎం రేవంత్ రెడ్డి,సభలో చర్చ



ఆగస్టు 30(సందేశం టైమ్స్) :కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై రేపు తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగనుంది. సీఎం రేవంత్ రెడ్డి రేపు ఉ.9 గంటలకు శాసనసభలో రిపోర్ట్ ప్రవేశపెట్టబోతున్నారు. అనంతరం ఉ.9:30 గంటలకు కేరళ వెళ్లి, సా.3:40 కి తిరిగి అసెంబ్లీకి సీఎం రేవంత్ చేరుకుంటారు.ఇలా ఉండగా, రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీఏసీ సమావేశం నిర్వహించారు. స్పీకర్ కార్యాలయంలో మొదలైన బీఏసీ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ హాజరుకాగా, బీఆర్ఎస్ నుండి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. బీజేపీ నుండి ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీఏసీ సమావేశానికి హాజరయ్యారు.అయితే, బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్ మధ్యలోనే వాకౌట్ చేసింది. ఎరువుల కొరత , వరదలపై చర్చించాలని బీఆర్ఎస్ పార్టీ పట్టుబట్టింది. అయితే, ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. దీనికి నిరసనగా బీఏసీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్ చేసింది. ఇలా ఉండగా, ఇవాళ అసెంబ్లీ ఆవరణలో మంత్రి సీతక్క మీడియాతో చిట్ చాట్ జరిపారు.

మిగతా 2లో...

## ప్రతిపక్షాల గొంతునొక్కడం ప్రజా పాలనా: హరీశ్‌రావు



ఆగస్టు 30(సందేశం టైమ్స్) :ప్రజా సమస్యలపై చర్చించకుండా ప్రభుత్వం పారిపోతోందని, రెండ్రోజులే అసెంబ్లీని నడిపిస్తామని ప్రభుత్వం చెప్పడం సరికాదని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. సభను కనీసం 15 రోజులు పాటు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజాసమస్యలను వదిలి బురద రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తోందని హరీశ్ మండిపడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం ఏమీ చెప్పలేదని, అలాగే రేపటి అజెండా ఏంటో కూడా చెప్పలేదని అన్నారు. కాళేశ్వరంపై చర్చకు మేం సిద్ధమేనని సవాల్ విసిరారు. రైతులకు యూరియా సరఫరా, ప్రజాసమస్యలపై ముందుగా చర్చించాలని పట్టుబట్టారు. యూరియా సరఫరాను బీజేపీ అడ్డుకుంటోందనే అంశంపై ముందుగా చర్చించాలని అన్నారు.

## క్లాస్ లుక్ ఉన్న మాస్ లీడర్ గోపినాథ్..

## ఆయన మరణం తీరని లోటు: సీఎం రేవంత్

ఆగస్టు 30(సందేశం టైమ్స్) : తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాసనసభ సమావేశాలు ప్రారంభమైన తొలి రోజున ఆయన గోపీనాథ్ గారి సేవలను స్మరించుకుంటూ అసెంబ్లీలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు

2 లో



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రేసులో కాంగ్రెస్ నుంచి వీరికే సీటు



ఆగస్టు 30(సందేశం టైమ్స్) : తెలంగాణ లో జరగనున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల గురించి కీలక అప్డేట్ వచ్చేసింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు అనే ప్రశ్నకు సమాధానం దాదాపు ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తాజాగా భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో భాగంగా, స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇదిలా ఉండగా, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను సిఫార్సు చేయడం కూడా రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. పోటీలో ఇద్దరు ఈ సిఫారసుతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ టికెట్ రేసులో ఉన్న అజారుద్దీన్ పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ కోసం మరో ఇద్దరు ప్రధాన అభ్యర్థులు నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ మిగిలారు. ప్రస్తుతం, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ నిర్ణయం మేరకు బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని టికెట్ ఇవ్వాలని ఆలోచిస్తోంది.

## మీ కపట నాటకాలు ఆపండి.. నేతలపై మంత్రి తుమ్మల ధ్వజం



హైదరాబాద్:ఆగస్టు 30(సందేశం టైమ్స్) : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై చేస్తున్న ఆందోళనలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖండించారు. ఇదంతా కపట నాటకమని మండిపడ్డారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా? యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని విషయమని పదేళ్ల మీ పాలనలో మీకు తెలియదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.

## బాబా బోధనలు రాబోయే తరాలకు అందించాలి

హైదరాబాద్ ఆగస్టు 30(సందేశం టైమ్స్) : సద్గురు పరమహంస పులాజి బాబా చూపిన ఆధ్యాత్మిక ధ్యాన సన్మార్గాలు ఎంతో గొప్పవని స్ఫూర్తితో చూపిన మార్గంతో ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గొడం నగేష్అన్నారు. కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పట్నాపూర్‌లో సిద్దేశ్వర సంస్థాన్ లో నిర్వహించిన సద్గురు పూలాజి బాబా 101వ జయంతి వేడుకలు అధికారికంగా, ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో ఎంపీతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొని బాబా సమాధి మందిరంలో ప్రత్యేక పూజలు చేసి బాబా ఆశీస్సులు పొందారు. ఎంపీ మాట్లాడుతూ బాబా చూపిన మార్గంలో తాను 1994 నుండి రాజకీయాల్లో వచ్చినప్పటికీ బాబా ఆధ్యాత్మిక ధ్యాన బోధనలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కాకుండా మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల్లో బాబా ప్రవచనాలు బోధనల వల్ల ఎన్నో కుటుంబాలు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నాయన్నారు.సమాజంలో అన్ని వర్గాలను ఏకతాటిపై చేర్చి ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయులన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే మాట్లాడుతూ.. బాబా మన జీవితాల్లో మార్పు రావాలని చేసిన ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయమన్నారు. బాబా మానవసేవయే మాధవసేవగా కృషి చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యుడు సూచన మేరకు ఎంపీ నగేష్ తోపాటు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి సమస్త అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు బాబా తపస్సు చేసిన దామాజీ లోయకు రోడ్డుతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## సురవరం సంస్మరణ సభ..



హైదరాబాద్, ఆగస్టు 30(సందేశం టైమ్స్) :కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్ రెడ్డి పనిచేశారని, ఆయన జీవితం ఆదర్శప్రాయమైనదని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడి గా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు.

మిగతా 2లో...

మొదటి పేజీ తరువాయి

# సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు..

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై మంత్రి పొంగులేటి ప్రెస్ మీట్.. వివరాలు:

బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగింది

రేపు అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం

భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం

పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది

వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం

వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం

రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పెట్టీ ఆమోదిస్తాం

గోశాలల పాలసీ విధి విధానాలపై చర్చించాం

2022 – 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు

మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడానికైనా ప్రభుత్వం వెనకాడదు

మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జ్‌లను నియమించాలని కేబినెట్ నిర్ణయం

నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం

మంత్రి పొన్నం ప్రభాకర్ కామెంట్స్:

42శాతం బీసీ రిజర్వేషన్లపై మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తూ స్థానిక ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది

2018 పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్టంకు సవరణ చేయాలని నిర్ణయం

దాంతో 50శాతం సీలింగ్ ఎత్తేస్తాం

ఎక్కడా ఆటంకాలు రావనే అనుకుంటున్నాం

# కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న సీఎం రేవంత్ రెడ్డి,సభలో చర్చ

కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై చర్చ అంటే బిఆర్ఎస్ కు భయం ఎందుకు అని ఆమె ప్రశ్నించారు. కోర్ట్ లో ఏం తేలకపోవడంతో యూరియా అంశాన్ని బిఆర్ఎస్ తెరపైకి తెచ్చిందని ఆమె విమర్శించారు. కాళేశ్వరం పై చర్చ జరగకుండా ఉండేందుకు యూరియా పేరు తో బిఆర్ఎస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కాళేశ్వరం రిపోర్ట్ అసెంబ్లీ పెట్టకుండా ఉండేందుకు బిఆర్ఎస్ శతవిధాల ప్రయత్నం చేస్తోందని మంత్రి అన్నారు.

# క్లాస్ లుక్ ఉన్న మాస్ లీడర్ గోపినాథ్.. ఆయన మరణం తీరని లోటు: సీఎం రేవంత్

రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987–88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా 1988–93 లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు.గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు.? సినిమా రంగంపై అభిమానంతో ‘పాతబస్తీ’(1995), ‘రవన్న’(2000), ‘భద్రాద్రి రాముడు’ (2004), ‘నా స్టైలే వేరు’ (2009) వంటి నాలుగు సినిమాలకు గోపీనాథ్ నిర్మాతగా వ్యవహరించారని స్మరించుకున్నారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సురవరం సంస్మరణ సభ..

గొప్ప ప్రజాస్వామికవాది: బీవీ రాఘవులు

సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని సీపీఎం జాతీయ నేత సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. దశాబ్దానికిపైగా సురవరం . తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు వివరించారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు.

నిబద్ధతతో కూడిన రాజకీయాలు చేసిన సురవరం

సురవరం సుధాకర్ రెడ్డి నిబద్ధతతో కూడిన రాజకీయాలు చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తాను ఎన్ఎస్ఈయూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు.

# నారాయణ ఖేడ్ డిపో కండక్టర్ పదవి విరమణ సన్మాన మహోత్సవం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 30ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డిపోలో సూరయ్య కండక్టర్ స్టాఫ్ నెంబర్ 290671. కండక్టర్ రిటైర్మెంట్ అవ్వడం జరిగింది 30 సంవత్సరాల పాటు. ఎలాంటి రిమార్కు లేకుండా నారాయణఖే డిపోలో వీధులు నిర్వహించారు. అని డిపో మేనేజర్ మల్లేశం కొనియాడారు. ఇందులో అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు. సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ కే. హనుమయ్య . నారాయణఖేడ్ డిపో ఉద్యోగులు ఘనంగా సన్మానించడం జరిగినది

# భారతీయ జనతా పార్టీ వట్టిపల్లి మండలం ఆధ్వర్యంలో నిరసన

సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి :అగస్టు 30: నేడు వట్పల్లి మండల కేంద్రంలో గత 12 సంవత్సరాల నుండి రోడ్డు బాగోలేక ప్రజలు ఇబ్బందికి గురవుతున్న కారణంగా భారతీయ జనతా పార్టీ వట్టిపల్లి మండల్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది. రోడ్డులో ఉన్నటువంటి గుంతల్లో వరి నాటు వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ అల్లాదుర్గ్ ఎక్స్ రోడ్ నుండి మెటల్ కుంట వరకు రోడ్డు దుస్థితి భయానకరంగా ఉంది.వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది,లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి మండల అధ్యక్షులు అశోక్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పట్లోళ్ల అరవింద్ పటేల్ , మండల ఉపాధ్యక్షులు వెంకట్రావు ,జనరల్ సెక్రెటరీ యాదయ్య, ఓబీసీ మోర్చా సంగమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు యాద గౌడ్, మండల నాయకులు ఇట్కెపల్లి చందు ,బిడకన్నె రాజు, వట్టిపల్లి శక్తి కేంద్రం ఇంచార్జ్ మడుపతి నాగరాజు, ఓంకార్,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.





# జోగిపేటలో 1953 సంవత్సరంలోపురాతన కట్టడాలను మరియు మద్యరంగం పరిశీలించిన కళాశాల విద్యార్థులు







సందేశం టైమ్స్ (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి)30ఆగస్టు సంగారెడ్డి జిల్లా జోగిపేట: స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేట యందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. రమేష్ ఆధ్వర్యంలో కళాశాలలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించి ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు జోగిపేట యందు ఉన్నటువంటి చారిత్రక, పురాతన, ఆలయాల విశిష్టత లో భాగంగా జైన మందిరము, రాజరాజేశ్వర ఆలయము, ప్రభుత్వ ఆసుపత్రిలోని ల్యాబ్స్, జోగిపేట మధ్యరంగము అంటే చారిత్రక కట్టడాలను చూపిస్తూ, ఇది మెదక్ జిల్లాలో ఎత్తైన టవర్ అందుకే దీనిని క్లాక్ టవర్ అని పిలుస్తారు, జోగినాథ స్వామి గుట్ట కంటే ఎత్తైన టవర్ సూర్యకిరణాలు ముందుగా పడేలా నిర్మించారు, బసవ మానేయ్య అధ్యక్షతన వహించారు, జోగిపేటలోని 4గవిని కట్టడాలకు మధ్యలో ఉంది మరియు జోగిపేట నడి మధ్యలో ఉంది కాబట్టి దీనిని మధ్యరకం అని వివరించడం జరిగింది. ఈ ఫీల్డ్ ట్రిప్ లో కళాశాల గ్రంధాలయ అధ్యాపకురాలు సంధ్యా , పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు, అంజి బాబు , ఆంగ్ల అధ్యాపకులు రాజేశ్వరి , నాగేష్ ,జంతు శాస్త్ర అధ్యాపకులు మాధవి , తెలుగు అధ్యాపకులు శివకుమార్ మరియు విద్యాసాగర్ ,టీ యస్ కే సి అధ్యాపకులు దేవి పాల్గొనడం జరిగింది, మధ్యరంగం యొక్క విశిష్టతను గురించి అక్కడే స్థానికంగా ఉన్నటీవంటి ఆకుల నరేష్ చాలా గొప్పగా వివరించి విద్యార్థులకు చెప్పడం జరిగింది

# వివిధ వినాయక మండపాల గణేశులను దర్శించిన నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి అగస్టు 30 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నిజాంపేట్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆవుల జగన్ యాదవ్ , రవి కిరణ్,మాజీ కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డివాటిలో 13వ డివిజన్ శ్రీనివాస హౌసింగ్ సొసైటీ వద్ద గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 11వ డివిజన్ కేటీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 13వ డివిజన్ రాఘవరెడ్డి కాలనీ లో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 7వ డివిజన్ 191ఎన్టీఆర్ కాలనీ లో ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 22వ డివిజన్ ఉన్ని కృష్ణన్ పార్క్ గణేష్ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 22వ డివిజన్ శ్రీ రాణి రుద్రమదేవి పార్క్ గణేష్ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. 23వ డివిజన్ గణేష్ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి



ప్రతిమలను దర్శించుకోవడం జరిగింది. అనంతరం వివిధ డివిజన్లలో కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని గణనాధుని అన్నప్రసాదాన్ని స్వీకరించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు,గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## 130 రాజ్యాంగ సూత్రాలకు సమాధి

రాజ్యాంగానికి సవరణ చేసేందుకు పార్లమెంటుకు గల అధికారాలు, అందుకు అనుసరించవలసిన విధానాన్ని అధికరణ 368 విశదీకరించింది. ఆ అధికరణ లోని నిబంధన 2, ఇతర విషయాలతో పాటు ఇలా ఉన్నది: 'రాజ్యాంగంలో ఏమి పేర్కొన్నప్పటికీ ఈ రాజ్యాంగంలోని ఏ అంశాన్ని అయినా సవరించే, లేక మార్పు చేసే, లేక తొలగించే రాజ్యాంగబద్ధమైన అధికారం పార్లమెంటుకు ఉంటుంది. రాజ్యాంగ సవరణ విధానం ఈ క్రింద ఉదహరింపబడిన విధంగా ఉంటుంది. "రాజ్యాంగ సవరణకు ఉద్దేశించిన బిల్లును లోక్‌సభలో గాని, లేక రాజ్యసభలో గాని మాత్రమే ప్రవేశపెట్ట వలెను. ఆ బిల్లును సభకు హాజరైన వారిలో మూడింట రెండు వంతుల మంది ఆమోదించవలెను. ఆ విధంగా ఆమోదించిన వారి సంఖ్య సభ మొత్తం సభ్యుల సంఖ్యలో సగం కన్న ఎక్కువగా ఉండవలెను. లోక్‌సభలోను, రాజ్యసభలోను ఇదే విధంగా ఆమోదింపవలెను. ఆ విధంగా రెండు సభలు ఆమోదించిన తరువాత ఆ బిల్లును రాష్ట్రపతికి పంపవలెను. రాష్ట్రపతి ఆ బిల్లును తప్పనిసరిగా ఆమోదించవలెను. అప్పుడు బిల్లులో ఉదహరింపబడిన విధంగా రాజ్యాంగం సవరింపబడుతుంది".రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందగల సంఖ్యా బలం ఎన్డీఏ ప్రభుత్వానికి పార్లమెంటు ఉభయ సభలలోనూ లేదు. లోక్‌సభలో ఎన్డీఏ సభ్యులు 293 (మొత్తం సభ్యుల సంఖ్య 543) మంది మాత్రమే కాగా రాజ్యసభలోనూ పాలక కూటమికి కేవలం 133 మంది సభ్యులే (మొత్తం సభ్యుల సంఖ్య 245) ఉన్నారు. ఏ సభలో నైనా ఒక బిల్లు ఆమోదం పొందాలంటే, సభ్యులు అందరూ సభకు హాజరై బిల్లుపై ఓటింగ్‌లో పాల్గొంటే మూడింట రెండు వంతుల మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటువేసినప్పుడు మాత్రమే అది చట్ట ప్రతిపత్తి పొందడానికి అర్హమవుతుంది (ఓటింగ్‌కు హాజరైన వారిలో మూడింట రెండు వంతుల మంది ఆ సవరణ బిల్లును ఆమోదించాలి. ఆ విధంగా ఆమోదించిన వారి సంఖ్య మొత్తం సభలోని స్థానాలలో సగం కన్నా ఎక్కువగా ఉండాలి. ఉదాహరణకు ఒక సభలో మొత్తం సభ్యుల సంఖ్య 300 అనుకుందాం. సభకు 150 మంది హాజరయినారు. వారిలో 100 మంది ఆ సవరణను ఆమోదించారు. అయినా ఆమోదించినట్లు కాదు. ఎందుకంటే ఆ సవరణ మొత్తం సభ్యులలో మెజారిటీ ఆమోదం పొందలేదు కనుక. సభకు కనీసం 200 మంది హాజరై వారిలో 151 మంది ఆ సవరణను ఆమోదిస్తే సభ ఆమోదం పొందినట్లుగా పరిగణితమవుతుంది. ఉభయ సభలలోను ఇదే విధంగా ఆమోదం పొందాలి. ఇలా ఏ సభలోను ఆమోదం పొందలేక పోతే రాజ్యాంగ సవరణ వీగిపోయినట్లే). అయితే ప్రస్తుత రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందేందుకు అవసరమైన మెజారిటీ పాలక ఎన్డీఏకు ఏ సభలోనూ లేదు.ప్రతిపక్షాలు అన్నిటికీ కలిపి లోక్‌సభలో 250 మంది సభ్యులు, రాజ్యసభలో 120 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. కనుక ఆ రాజ్యాంగ సవరణ బిల్లు ఏ సభలోను ఆమోదం పొందలేదు. లోక్‌సభలో 182 మంది సభ్యులు, రాజ్యసభలో 82 మంది సభ్యులు ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తే అది ఆమోదం పొందదు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రతిపక్షాలు అన్నీ ఎన్డీఏకు వ్యతిరేకంగా లేవు. వైఎస్ఆర్‌సీపీ, బిజూ జనతాదళ్, భారత రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్ పార్టీ, ఇంకా కొన్ని చిన్న పార్టీలు ఎన్డీఏ ప్రభుత్వానికే మద్దతునిస్తున్నాయి. ఏఐటీసీ, ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్డీఏను వ్యతిరేకిస్తున్నాయి. అయితే ఇండియా కూటమికి వాటి మద్దతు అంశాల ప్రాతిపదికన ఉంటుంది. ఈ పరిస్థితులలో ఎన్డీఏ ప్రభుత్వం 'రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు%–%2025'ని పార్లమెంటులో ప్రవేశపెట్టింది. వెన్వెంటనే ఆ బిల్లును సంయుక్త పార్లమెంటరీ సంఘం పరిశీలనకు నివేదించారు. చాలా సరళంగా కన్పిస్తున్న ఈ బిల్లు లక్ష్యమేమిటి? ఐదు సంవత్సరాలు, అంతకు మించి జైలుశిక్షకు అర్హమయ్యే నేరాభియోగాలతో అరెస్టయిన మంత్రులు (ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సైతం) జైలులో 30రోజులు ఉంటే పదవీచ్యుతులు అవుతారు. ఆ ముప్పై రోజులలో దర్యాప్తు పూర్తికావడం అసాధ్యం. చార్జిషీటును దాఖలు చేయడమూ జరిగే పని కాదు. ఆరోపణలు ఉండవు, విచారణ జరగదు, శిక్ష నిర్ధారణ కాదు. అయినప్పటికీ 31వ రోజున 'నేరస్తుడు' అనే కళంకంతో పదవిని కోల్పోతాడు! ఈ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యాంగ, రాజకీయ నైతికతకు పరాకాష్ఠ అని భారతీయ జనతా పార్టీ ఘోషిస్తోంది. ఏమిటి ఆ పార్టీ వాదన? 'అవినీతిపరుడు' అయిన ఒక మంత్రిని పదవి నుంచి తొలగించడం కంటే ఉన్నతాదర్శం మరేముంటుంది? ఒక మంత్రి (లేదా ముఖ్యమంత్రి) జైలు నుంచి పరిపాలన చేయవచ్చా? చెప్పవచ్చిన దేమిటంటే బీజేపీ దృష్టిలో ఈ బిల్లును సమర్థించే వారు నిజమైన దేశభక్తులు, జాతీయవాదులుబీ వ్యతిరేకించే వారు జాతి వ్యతిరేకులు, అర్బన్ నక్సల్స్, పాకిస్థానీ ఏజెంట్లు.ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో నేర విచారణ చట్టం అమలవుతున్న తీరు తెన్నులు తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నాయి. న్యాయం సమకూరడమనేది సందేహాస్పదమవుతోంది. ఎందుకో చూద్దాం: జీఎస్టీ చట్టాలతో సహా అన్ని చట్టాలను రాజకీయ ప్రత్యర్థులపై ఆయుధాలుగా ప్రయోగిస్తున్నారుబీ (కానిస్టేబుల్‌తో సహా) ఏ పోలీసు అధికారి అయినా వారంట్‌తోనో లేక వారంట్ లేకుండానో ఏ వ్యక్తినైనా అరెస్ట్ చేయవచ్చు... కేసు పెట్టదగిన నేరానికి పాల్పడినట్టు ఎవరిపైన అయినా సహేతుకమైన అనుమానం ఉంటే సదరు వ్యక్తిని అరెస్ట్ చేసే అధికారం పోలీసులకు ఉన్నదిబీ 'బెయిల్ అనేది నియమం, జైలు అనేది మినహాయింపు' అని జస్టిస్ కృష్ణయ్యర్ ధర్మ ప్రవచనం చేసినప్పటికీ ట్రయల్ కోర్టులు బెయిల్ మంజూరు చేసేందుకు ఇష్టపడడం లేదుబీ ప్రథమ విచారణలో హైకోర్టులు బెయిల్ మంజూరు చేయవు.

# బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం...






సందేశం టైమ్స్: నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి : ఆగష్టు 30: ఈరోజు జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపేట్ గ్రామం మరియు మండలంలో అవగాహన కార్యక్రమం మరియు జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగింది. మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు నిర్వహించుకొని క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది ఈ పోటీ లలో పాల్గొన్న బాలికలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది అదేవిధంగా నషా ముక్తి భారత్ అవగాహన మరియు ప్రతిజ్ఞ చేసి, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ అధికారిని శ్రీమతి లలిత కుమారి గారు మాట్లాడుతూ బాలికల సంరక్షణ మరియు బాలికల విద్య ఆవశ్యకతను గురించి తెలియజేశారు అదేవిధంగా %ఖూజూూ% యాక్ట్ మరియు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడపోటీలలో పాల్గొనీ గెలిచిన బాలికలకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవార్డులు ప్రశంస పత్రాలను అందజేశారు.

డిఎస్పి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ షి టీం ఆవశ్యకత గురించి మరియు బాల బాలికలు యువత డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే దాని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఎక్కడైనా మీకు డ్రగ్స్ అమ్మకం కొనుగోలు గురించి తెలిస్తే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో %ఓజూష్ట్రం% పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు , జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి , ప్రాజెక్టు సిడిపిఓ సుజాత మరియు ఏసీ డిపిఓ సుశీల మరియు నిజాంపేట్ మండల డిప్యూటీ తాసిల్దార్ మరియు ఎంపీడీవో మరియు ఎంఈఓ మరియు మెడికల్ ఆఫీసర్, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ మరియు అంగన్వాడీ టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుదిబండగ సి పి ఎస్ విదానం

## పి ఆర్ టి యు టి ఎస్ వట్పల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి టి నర్సింలు




సందేశం టైమ్స్ (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి)30ఆగస్టు సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్వేల్లి లో పి ఆర్ టి యు టి ఎస్ వట్పల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి టి నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గుదిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులందరూ కోరుతున్న , ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సిపిఎస్ విధానం కానీ యుపిఎస్ విధానం కానీ ప్రభుత్వ ఉద్యోగులకు నష్టాన్ని, అభద్రత భావాన్ని కలిగిస్తుంది. సిపిఎస్ విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు , తాము 35 నుండి 40 సంవత్సరాలు ప్రభుత్వ పాలనలో సేవలు చేసి చివరగా అనారోగ్యాలతో, ఆర్థిక ఒడిదుడుకులతో కొట్టి మిట్టాడుతున్న సమయంలో, పెన్షన్ రాకపోవడం, మిగితా జీవితమంతా అయోమయానికి గురిచేస్తుంది. సిపిఎస్ ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత వారు పొందుతున్నటు వంటి పెన్షన్ ప్రభూత్వం ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్ కన్నా తక్కువగా పొందుతున్నారు. వీరికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు వర్తించవు. అదేవిధంగా వీరు జమ చేసుకున్న మొత్తంలో 60%ఇచ్చినట్లే ఇచ్చి అందులో30% పన్నుల రూపంలో తీసుకొని, మిగిలిన డబ్బులు షేర్ మార్కెట్ విలువల ప్రకారంగా చెల్లించడం జరుగుతుంది. ఇప్పటివరకు పొందినటువంటి మొత్తం 4నుండి 6లక్షల కన్నా తక్కువగా ఉంది. ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో సిపిఎస్ ను రద్దు చేస్తామని హామీలు ఇచ్చి ,అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోవడం జరుగుతుంది. రాజస్థాన్ ,ఛత్తీస్గడ్ ,హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని సిపిఎస్ ను రద్దు చేయడం జరిగింది. మన ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో సిపిఎస్ ను రద్దు చేస్తామని ఎన్నికల సమయం లో హామీలను ఇవ్వడం జరిగింది. అందుకే ప్రభుత్వ ఉద్యోగులందరూ సిపిఎస్ ను రద్దు చేయాలని పోరాటానికి సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ,గుదిబండగా మారిన ఈ సిపిఎస్ విధానాన్ని మన ఉమ్మడి రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1న జీవో నెంబర్ 653,654,655 ద్వారా సిపిఎస్ విధానాన్ని అమలు పరచడం జరిగింది. కానీ ఉద్యోగులు ఎంతో పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకోవడం జరిగింది. నూతన తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక,కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వానికి ,అభిప్రాయాన్ని కోరడం జరిగింది. కానీ తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 28 ద్వారా సిపిఎస్ ను కొనసాగించుటకు నిర్ణయించుకుంది. ఉద్యోగి తన మూల వేతనంలో 10% అదేవిధంగా, ప్రభుత్వం కూడా అదే మొత్తంలో షేర్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టి పదవీ విరమణ పొందిన నాటికి 60 శాతం మొత్తాన్ని ఉద్యోగికి చెల్లిస్తుంది. ఇందులో 30% పన్నుల రూపంలో తీసుకొని మిగతా డబ్బులు మాత్రమే ఉద్యోగికి చెల్లిస్తుంది. మిగతా 40 శాతం వాటాను షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టి రిటైర్డ్ అయిన ఉద్యోగి జీవితం తో జూదం ఆడి జీవితాన్ని అలజడులకు గురిచేస్తుంది. ఇప్పుడు కొత్తగా యుపిఎస్ విధానమని నూతన పెన్షన్ విధానాన్ని 2025 ఏప్రిల్ నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేయడం ప్రారంభించింది. ఈ విధానం కూడా ఈ విధానం కూడా ఉద్యోగుల పట్ల కనీస రక్షణ లేనటువంటి విధానమే. కనీస పెన్షన్ కావాలంటే పది సంవత్సరాల సర్వీస్ అవసరమని పేర్కొంది. కనీస పెన్షన్ కేవలం పదివేల రూపాయలు మాత్రమే ఇస్తామని ప్రకటించారు. పూర్తి పెన్షన్ కావాలంటే 25 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసి ఉండాల్సి వస్తుంది. మరియు మూల వేతనంలో 10% జమ చేసుకున్నటు వంటి మొత్తాన్ని తిరిగి ఇవ్వబడదు. రిటైర్ అయిన ఉద్యోగులకు వర్తించు అదనపు హెచ్చిపులు వర్తించవు.ఈ విధంగా ఉద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న నూతన పెన్షన్ విధానాలు కొనసాగిస్తున్నారు. కానీ ఎంపీలు ఎమ్మెల్యేలు వారు ఎన్నిసార్లు వారి పదవులను పొందుతారో, అన్నిసార్లు వారికి అదనపు రూపంలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. మరియు ఎమ్మెల్యేగా పదవులు చేసిన ఎమ్మెల్యే పెన్షన్ ఎంపీగా పదవులు నిర్వహించినందుకు ఎంపీ పెన్షన్ ఈ విధంగా రెండు పదవుల గాను రెండు పెన్షన్లు పొందవచ్చు. అంటే సామాన్యుడైనటువంటి ఒక మధ్య తరగతి బతుకుబతుతున్న ఒక సాధారణ ఉద్యోగికి లేనటువంటి పెన్షన్ పథకం ,అపార కుబేరులైన, వ్యాపారవెత్తలైన, సకల విలాసాలు పొందుతున్న, గొప్ప గొప్ప రాజకీయ పదవులు అనుభవించిన వారికి, ఎన్నిసార్లు అనుభవిస్తే అన్నిసార్లు లెక్కించే పెన్షన్లు ఎన్ని పదవులు అనుభవిస్తే అన్ని పదవులకుగాను పెన్షన్లు ఇస్తున్నారు. ఇది ప్రభుత్వాల పైన ఆర్థిక భారంగా పరిగణించబడుట లేరా, కేవలం మధ్య, బీద తరగతి ఉద్యోగులైనటువంటి ఉద్యోగులకు చెల్లించే పెన్షన్లు మాత్రమే ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్నాయా?మేధావులు, ఆర్థిక నిపుణులు, అధికారులు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఉద్యోగుల పెన్షన్లు ప్రభుత్వ ఖజానాకు భారంగా తయారయ్యాయని భట్టాచార్య గారి నేతృత్వంలో కమిటీ వేసి భట్టాచార్య గారి ఆధ్వర్యంలోని కమిటీ సూచన మేరకు పిఎఫ్ ఆర్ డి ఏ, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో, 27 ఫిబ్రవరి 2008లో %చీూ% ట్రస్ట్ ను స్థాపించి, ఉద్యోగులందరినీ %చీూ% పరిధిలోకి తీసుకురావడానికి మార్గాన్ని సుగమం చేయడం జరిగింది. అకౌంట్ నిర్వహణకు సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ %జ=ూ% కు అప్పగించడం జరిగింది. ఈ విధానం ఉద్యోగుల జీవితాలను షేర్ మార్కెట్లో పెట్టి బిజినెస్ చేస్తూ ఉద్యోగులను అభద్రతాభావం లోకి నెట్టి వేయడం జరిగింది .ఉద్యోగ విరమణ అనంతరం వాళ్ళ జీవితానికి భద్రతా లేకుండా అయోమయానికి కురిచేస్తున్నాయి. అందుకే ఉద్యోగులందరూ ముక్తకంఠంతో సిపిఎస్ ను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ,%ూ=ఖ యా% నాయకత్వం లో ఇందిరా పార్క్ హైదరాబాదులో నిర్వహిస్తున్న మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసి సిపిఎస్ అంతమయ్యే వరకు పోరాటం ఆగేది లేదని, ప్రభుత్వానికి హెచ్చరించవలసిన సమయం ఆసన్నమైంది. సిపిఎస్ ఉద్యోగులందరు మహాధర్నాలో పాల్గొని సిపిఎస్ అంతమే ,ఉద్యోగుల ధ్యేయమని ,నొక్కి చెప్పవలసిందిగా కోరుతున్నాము

# అనకాపల్లిలో నిలిచిన రాయగడ ఎక్స్‌ప్రెస్

## ప్లాట్‌ఫారంపై నిలిచి ఉన్న గుంటూరు- రాయగడ ఎక్స్‌ప్రెస్

## నాలుగు గంటలపాటు ఇబ్బంది పడిన ప్రయాణికులు




అనకాపల్లి టౌన్, ఆగస్టు30(సందేశం టైమ్స్): విజయనగరం స్టేషన్ వద్ద ఉదయం గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో ఆ ప్రభావం గుంటూరు–రాయగడ ఎక్స్‌ప్రెస్‌పై పడింది. అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో సుమారు నాలుగు గంటలపాటు నిలిచిపోయింది. దీంతో సకాలంలో గమ్యస్థానాలకు చేరలేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసహనం చెందారు. ఉదయం ఏడు గంటలకు అనకాపల్లి వచ్చిన గుంటూరు–రాయగడ ఎక్స్‌ప్రెస్ 11 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరింది. దువ్వాడ, విశాఖపట్నం వరకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఇక్కడ రైలు దిగేసి, రోడ్డు మార్గంలో గమ్యస్థానాలకు బయలుదేరి వెళ్లారు. విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ వెళ్లే ప్రయాణికులు మాత్రం రైలులోనే వుండిపోయారు.

# 30 శాతం బార్‌లకు దరఖాస్తుల ఖరారు




గుంటూరు జిల్లా ప్రతినిధి : ఆగస్టు30(సందేశం టైమ్స్): గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మద్యం విక్రయాలకు బార్ల లైసెన్సుల మంజూరుకు దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం రాత్రి గడువు ముగిసింది. వచ్చిన దరఖాస్తుల్లో లాటరీ ద్వారా లైసెన్సుదారులను గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు శనివారం ఎంపిక చేయనున్నారు. తొలుత ఈనెల 26 వరకు దరఖాస్తులకు గడువు విధించారు. స్పందన రాకపోవడంతో గడువును ఈనెల 29 వరకు పొడిగించారు. శుక్రవారం రాత్రి 8 గంటలకు అందిన సమాచారం ప్రకారం గుంటూరు జిల్లాలో 110 బార్లకు 148 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దుకాణానికి నాలుగు దరఖాస్తులు రావాలన్న నిబంధనల మేరకు 36 బార్లకు 144 దరఖాస్తులు ఖరారు కాగా మరో నాలుగు బార్‌లకు నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రాత్రి 11.59 నిమిషాల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తులు రాని బార్లకు తదుపరి నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. పల్నాడు జిల్లాలో 49 బార్లకు గాను ఇప్పటి వరకు 65 దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో 16 దుకాణాలకు నాలుగు చొప్పున దరఖాస్తులు రాగా మరో బార్‌కు ఒక్క దరఖాస్తు వచ్చింది. మొత్తం 49లో 16కి మాత్రమే దరఖాస్తు రావడం వల్ల మిగతా వాటికి వచ్చేనెలలో మలి విడత నోటిఫికేషన్ ఇస్తారని అధికారులు తెలిపారు. మొత్తం 159 బార్లకు గాను 52 బార్లకు మాత్రమే లైసెన్సుల మంజూరుకు లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నారు. గౌడ్, గౌడ సామాజిక తరగతుల వారికి కేటాయించిన బార్‌కు 50 శాతం ఫీజు రాయితీ ఉండటం వల్ల వీటికి పూర్తిస్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. గుంటూరు జిల్లాలో ఈ సామాజిక తరగతుల వారికి 10 బార్‌లు కేటాయించగా 68 దరఖాస్తులు వచ్చాయి. పల్నాడు జిల్లాలో ఐదు కేటాయించగా 22 దరఖాస్తులు వచ్చాయి. వీటికి కూడా శనివారం జిల్లా కలెక్టర్ల సమక్షంలో లాటరీ తీసి లైసెన్సులను ఖరారు చేయనున్నారని అధికారులు తెలిపారు.

# ముగిసిన డిఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన



గుంటూరు ఆగస్టు30(సందేశం టైమ్స్): స్థానిక ఏసీ కాలేజీ ప్రాంగణంలో రెండ్రోజులపాటు నిర్వహించిన డిఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ముగిసింది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో మెరిట్ సాధించిన అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారు. రెండ్రోజుల్లో అన్ని మేనేజ్‌మెంట్లలో, అన్ని రకాల సబ్జెక్టులు కలిపి మొత్తం 1650 మంది అభ్యర్థులను పిలిచారు. రెండోరోజు 718 మందిని పిలిచారు. 30 మంది వివిధ కారణాలతో హాజరుకాలేదు. దీంతో నేటి వరకూ వారికి హాజరయ్యేందుకు అవకాశం కల్పించారు. ధ్రువపత్రాల పరిశీలనను ఆర్‌జెడి బి.లింగేశ్వరరెడ్డి, కమిషనరేట్ అబ్జర్వర్ శైలజ, డిఇఒ సి.వి.రేణుక పర్యవేక్షించారు. ఎంఇఒలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

# ఎఎన్‌యు దూరవిద్య కోర్సుల నోటిఫికేషన్ విడుదల




ఎఎన్‌యుఆగస్టు30(సందేశం టైమ్స్):ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ దూర విద్య ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు దూర విద్య కేంద్రం (సిడిఇ) డైరెక్టర్ ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరానికి సెమిస్టర్ విధానంలో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ), డెబ్ (డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో) 23 పీజీ కోర్సులకు అనుమతి లభించిందన్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువు అక్టోబర్ 10 చివరితేదీగా చెప్పారు.ఆర్ట్స్‌లో ఎంఎ ఇంగ్లీష్, తెలుగు, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్ వర్క్, జర్నలిజం, హెచ్ఆర్ఎం వంటి 11 కోర్సులు, పీజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ ఎం.కామ్ అకౌంటెన్సీ, బ్యాంకింగ్, ఎంబీఏ జనరల్ మొత్తం 3 కోర్సులు, లైబ్రరీ ప్రోగ్రామ్స్ మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సు. సైన్స్ విభాగంలో ఎమ్మెస్సీ బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎంసీఏ తదితర 8 సైన్స్ కోర్సులు. కోర్సుల కాల వ్యవధి, విద్యార్హతలు, ఫీజులు తదితర వివరాలను వెబ్‌సైట్ నుంచి లేదా 0863–2346222, 9848477441 ఫోన్ నంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని వెంకటేశ్వర్లు సూచించారు. ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలు : 2025 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. దీని ద్వారా రెండేళ్ల కాలపరిమితితో ఉండే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తారు. ఎంబీఏ కోర్సులో ప్రవేశం కోసం అభ్యర్థులు ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండాలి. పదో తరగతి లేదా ఇంటర్ లేదా డిగ్రీలో తప్పనిసరిగా మ్యాథమెటిక్స్ చదివి ఉండాలి. ఎంబీఏ కోర్సుల్లో జనరల్‌లో ఫైనాన్స్, మార్కెటింగ్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ మేనేజ్మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ట్రావెల్ టూరిజం మేనేజ్మెంట్, బిజినెస్ ఎనాలిటిక్స్, ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్మెంట్ మొత్తం 8 స్పెషలైజేషన్స్ ఉన్నాయి. అందులో రెండిటిని మాత్రమే ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఎంసీఏ కోర్సులకు డిగ్రీలో లేదా ఇంటర్‌లో మ్యాథ్స్ చదివి ఉండాలి. దూర విద్యలో మ్యాథ్స్ డిగ్రీ చదివిన వారిని కూడా అర్హులే. వచ్చేనెల 21న ప్రవేశ పరీక్ష ఉంటుంది. ఏపీ ఐసెట్ 2025లో ర్యాంక్ పొందిన అభ్యర్థులు ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చని వెంకటేశ్వర్లు వివరించారు.

# తొలిరోజు విజేత పల్నాడు జత



ప్రత్తిపాడు :ఆగస్టు30(సందేశం టైమ్స్): నందమూరి తారక రామారావు మెమోరియల్ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో రాష్ట్రస్థాయి పశు బల ప్రదర్శన పోటీలను ఎమ్మెల్యే బి.రామాంజనేయులు ప్రారంభించారు. ప్రారంభ సభకు తెలుగురైతు రాష్ట్ర మీడియా కో–ఆర్డినేటర్ జి.వెంకటేశ్వరావు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎద్దులు అంతరించి పోతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కొంత మంది రైతులు ఆస్తులమ్ముకొని వాటిని పోషిస్తున్నారని అభినందించారు. రైతులకు పంటతోపాటు పాడి కూడా ఉండాలన్నారు. సొసైటీల ద్వారా గేదెలను ఇచ్చి డెయిరీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెప్పారు. తెగుళ్లు, విచ్చలవిడిగా మందుల వాడకం కారణంగా పంటలు సరిగా పండడం లేదని, ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో పాలపళ్ల విభాగంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం కావూరు–లింగంగుంటకు మైల త్రివేణి ఎడ్ల జత 3900 అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతి సాధించాయి. కృష్ణా జిల్లా నాగలంక మండలం తలగడదివికి చెందిన ముమ్మా ప్రభు కుమారి నాగలంక మండలం సంగేగడ్డకు చెందిన సంక పవన్ కంబైన్డ్ ఎడ్ల జత 3779.7 అడుగుల దూరంతో రెండో స్థానంలో నిలిచాయి. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం గంగవరానికి చెందిన బంక గురువరెడ్డి ఎడ్ల జత 3614.4 అడుగులతో మూడో స్థానం, ఎన్‌టిఆర్ జిల్లా, చందర్లపాడు మండలం చింతలపాడుకు చెందిన పయ్యావుల నాగేశ్వరావు ఎడ్ల జత 3568.1 అడుగులతో నాలుగో స్థానం, గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం కండ్రిక గ్రామానికి చెందిన కేశం పద్మనాయుడు–ఎన్‌ఆర్ జిల్లా చందర్లపాడు మండలం తోటరావులపాటుకు చెందిన కోటిరాజ్యం కంబైన్డ్ జత 3448.1 అడుగులతో ఐదోస్థానం దక్కించుకున్నాయి.

# కల్తీ పెట్రోల్ విక్రయిస్తున్నారని నిరసన

## వాహనాలు మరమ్మతులకు గురయ్యాయని ఆవేదన

## అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారుల వేడుకోలు



ఆగస్టు30(సందేశం టైమ్స్): బంకులో కల్తీ పెట్రోల్ విక్రయిస్తున్నారని వాహనదారులు నిరసన తెలిపారు. మండలంలోని కన్నాపురం రోడ్డులో శివాలయం ఆలయం సెంటర్‌లో ఉన్న ఇండియన్ ఆయిల్ బంకులో కల్తీ పెట్రోల్ విక్రయిస్తున్నారని వాహనదారులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ పెట్రోల్ విక్రయించడంతో తమ వాహనాలు మరమ్మతులకు గురై స్టార్ట్ అవ్వడంలేదని చెప్పారు. స్టార్ట్ అయినా తెల్లటి పొగ వచ్చి ఆగిపోతున్నాయన్నారు. ఈ విషయాన్ని పెట్రోల్ బంక్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తే పెట్రోల్ నాణ్యతా ప్రమాణాలు సక్రమంగానే ఉన్నాయని, ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడుకోమని చెబుతున్నారని తెలిపారు. గతంలో కూడా ఇండియన్ ఆయిల్ బంకులో కల్తీ పెట్రోల్ కొట్టడంతో 300 వాహనాలు పాడై పోయాయని నిరసన చేయగా, యాజమాన్యం వారు కొంతమంది వాహనాలకు మరమ్మతులు చేయించారన్నారు. అనంతరం వాహనదారులు తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని అక్కడ నిరసన తెలిపారు.

# వారం రోజులుగా ఒక్క బస్తా యూరియా లేదు!



క్రోసూరు ఆగస్టు30(సందేశం టైమ్స్):యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో స్థానిక మార్కెట్ యార్డులోని గోదాము, గ్రోమోర్ ఎరువుల గోడౌను, క్రోసూరు సొసైటీ గోడౌను, రైతుసేవ కేంద్రాలను సిపిఎం పరిశీలించింది. గోడౌన్ ఇన్‌ఛార్జులతో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రవిబాబు చర్చించారు. అనంతరం రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయించిన రూ.266.5 ధరకు రైతులకు అందాల్సిన యూరియా వారం రోజులుగా ఒక్క గోదాములో కూడా ఒక్క బస్తా అయినా లేదన్నారు. ప్రైవేటు షాపుల్లో మాత్రం దొరుకుతున్నాయని, వారు కట్ట రూ.400 అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు. యూరియా అవసరమని జిల్లా అధికారులకు గోదాములు ఇన్‌ఛార్జులు సమాచారం ఇచ్చినా సరఫరా కాలేదన్నారు. యూరియా కొరత లేదని, సొసైటీలు, జిడిసిసి విక్రయ కేంద్రాలు, రైతుసేవ కేంద్రాలకు సరఫరా చేస్తున్నామని జిల్లా అధికారులు ప్రకటనలు చేస్తున్నా రైతులకు మాత్రం అందుబాటులో లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో వరి, పత్తి, మిర్చి పైర్లకు ఏకకాలంలో యూరియా అవసరమని, ఈ నేపథ్యంలో సరఫరాను పెంచాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు మధ్యలో కూరుకుపోయిన టిప్పర్ లారీ


## దాసరయ్యపాలెం వద్ద రోడ్డు మధ్యలో కూరుకుపోయిన టిప్పర్ లారీ

## రావికమతం- తట్టబంద మార్గంలో ఏడు గంటలపాటు స్తంభించిన ట్రాఫిక్



రావికమతం, ఆగస్టు30(సందేశం టైమ్స్): రావికమతం-తట్టబంద మార్గంలో మరుపాక పంచాయతీ దాసరయ్యపాలెం వద్ద భారీ టిప్పర్ లారీ రోడ్డు మధ్యలో కూరుకుపోయింది. దీంతో సుమారు ఏడు గంటలపాటు ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మరుపాకలోని ఒక క్వారీ నుంచి బండరాళ్ల లోడుతో రాంబిల్లి మండలంలో ఏఎన్ఓబీకి వెళుతున్న టిప్పర్ లారీ తెల్లవారుజామున ఐదు గంటలకు రావికమతం వైపు వస్తున్నది. దాసరయ్యపాలెం వద్ద రోడ్డు మధ్య కూరుకుపోయింది. ట్రాక్టర్ల సహాయంతో టిప్పర్ లారీని బయటకు తీసేందుకు శ్రమించినా ఫలితం లేకపోయింది. అనకాపల్లి నుంచి రావికమతం వచ్చే ఆర్టీసీ బస్సులను మరుపాక నుంచి వెనక్కు మళ్లించారు. రావికమతం ఎస్ఐ ఎం.రఘువర్మ వచ్చి అనకాపల్లి నుంచి భారీ ఎక్స్‌కవేటర్, క్రేన్లను రప్పించారు. చాలా సేపు శ్రమించిన తరువాత మధ్యాహ్నం 12 గంటలకు టిప్పర్ లారీని బయటకు తీశారు. పరిమితికి మించి బండరాళ్లను రవాణా చేస్తున్నందుకు ఓవర్ లోడ్ కింద టిప్పర్ లారీకి రూ.34,305 అపరాధ రుసుం విధించినట్టు ఎస్ఐ చెప్పారు.

# ఉల్లి రైతులకు అండగా ఉంటాం



కర్నూలు అగ్రికల్చర్,ఆగస్టు30(సందేశం టైమ్స్): ఉల్లి రైతులకు అండగా ఉంటామని కలెక్టర్ రంజిత్ బాషా హామీ ఇచ్చారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్యతో కలిసి కలెక్టర్ కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో పర్యటించారు. ఉల్లి విక్రయాలపై రైతులతో మాట్లాడి అనంతరం మార్కెట్ కమిటీ, మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు, వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు అమ్మకానికి తెచ్చిన ఉల్లి నాణ్యత పరిశీలించారు. కర్నూలు మార్కెట్ యార్డుపై ఒత్తిడి తగ్గించేందుకు కోడుమూరులో ఉల్లి విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టాలని యార్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జేడీని ఆదేశించారు. సి.బెళగల్, కోడుమూరు, గూడూరు తదితర మండలాల్లోని రైతులకు దూరం తగ్గి ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని మార్కెట్ యార్డులో పనులు నెమ్మదిగా సాగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అజ్మత్‌బీ, వైస్ చైర్మన్ శేషగిరిశెట్టి, మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, ఏడీఎం నారాయణమూర్తి, ఆర్డీవో సందీప్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్లు కేశవరెడ్డి, నాగేష్, శివన్న పాల్గొన్నారు.

# 464 లక్షల లీటర్ల పాలు సేకరిస్తాం



కర్నూలు అగ్రికల్చర్,ఆగస్టు30(సందేశం టైమ్స్): విజయ డెయిరీలో 2026-27 సంవత్సరానికి 464 లక్షల లీటర్ల పాల సేకరణే లక్ష్యమని ఆ సంస్థ ఎండీ ప్రదీప్ కుమార్ అన్నారు. కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సమితి 38వ వార్షిక సర్వసభ్య సమావేశం కర్నూలు విజయ పాల డెయిరీ ప్రాంగణంలో చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని విజయ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి రోజురోజుకు అభివృద్ధి చెందుతోందని అన్నారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అనేక పథకాలు, కార్యక్రమాలను చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. నెయ్యి తయారీ 630 టన్నులకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. గత సంవత్సరం వార్షిక టర్నోవర్ రూ.319కోట్లు కాగా, ఈ ఏడాది రూ.393కోట్ల టర్నోవర్ సాధించాలని నిర్ణయించుకున్నామని, అందులో భాగంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఐదేళ్లుగా ప్రతి ఏటా పాడి రైతులకు క్రమం తప్పకుండా బోనస్‌ను చెల్లిస్తున్నామన్నారు. రైతులు సంస్థ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగించుకొని సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.

# గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి



రాజమహేంద్రవరం అర్బన్,ఆగస్టు30(సందేశం టైమ్స్): రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా మార్కెట్ కమిటీ కృషి చేయాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ మార్ని వాసు అధ్యక్షత నిర్వహించిన మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డులో దళారీ వ్యవస్థ రాజ్యమేలిందని, రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు, ప్రకృతి వ్యవసాయం, బీమా వంటివి కల్పించడానికి కృషి చేస్తున్నామని, మోడల్ మార్కెట్ యార్డుగా తీర్చిదిద్దుతామని అన్నారు. చైర్మన్ వాసు మాట్లాడుతూ రూ.1.50 కోట్లతో ధవళేశ్వరం, వడ్డెరపేటల్లో రైతుబజార్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ సమావేశంలో 333.70 లక్షలతో 50 కొత్త షాపులు, టాయిలెట్లు, పార్కింగ్ షెడ్లు, ఆఫీస్ మరమ్మతులు వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ నిధులు మంజూరుకు మార్కెటింగ్ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపాలని తీర్మానించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.సునీల్‌వినయ్, ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, రైతు నాయకులు మార్గాని సత్యనారాయణ, సెక్రటరీ వినుకొండ ఆంజనేయులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 350 కిలోల గంజాయి పట్టివేత



జి.మాడుగుల,ఆగస్టు30(సందేశం టైమ్స్):మండలంలోని బీరం పంచాయతీలో 350 కిలోల గంజాయితో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ షణ్ముఖరావు తెలిపారు. బీరం పంచాయతీ అనర్భ గ్రామ శివారులో వాహనాలు తనిఖీలు చేస్తుండగా.. బొలెరో వాహనాన్ని తనిఖీ చేశామన్నారు. అందులో 10 గోనె సంచుల్లో 350 కిలోల గంజాయిని గుర్తించామన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రవాణాకు ఉయోగించిన బొలెరో వాహనంతో పాటు ద్విచక్రవాహనం, మూడు సెల్‌ఫోన్లను సీజ్ చేసినట్టు ఎస్ఐ షణ్ముఖరావు తెలిపారు. అలాగే మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బై..బై.. గణేశా



జమ్మలమడుగు,ఆగస్టు30(సందేశం టైమ్స్):వినాయక చవితి వేడుకలకు కొలువుదీరి భక్తిశ్రద్ధల తో మూడు రోజులపాటు పూజలందుకున్న గణ నాథులు భక్తుల కేరింతల నడుమ గంగ ఒడి చేరుకున్నారు. జమ్మలమడుగులో ఉత్సవ కమిటీలవారు అంగరంగ వైభవంగా రంగులు చల్లుకుంటూ నిమజ్జనానికి విగ్రహాలను తరలించారు. మరికొందరు వినాయక విగ్రహాల వెంట మేళాలతో కోలాటం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడ ఎలాంటి ఘటనలు జరుగకుండా డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అర్బన్ సీఐ నరేష్‌బాబు, వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# ఓపెన్ డల్.. రిజర్వేషన్ ఫుల్



ఆగస్టు30(సందేశం టైమ్స్): విజయవాడ/మచిలీపట్నం) : కొత్త బార్ పాలసీకి దరఖాస్తుదారుల నుంచి స్పందన అంతంతమాత్రంగానే వచ్చింది. రిజర్వేషన్ కేటగిరీలో బార్లకు భారీగానే దరఖాస్తులు అందగా, ఓపెన్ కేటగిరీకి అనుకున్నంత స్పందన రాలేదు. వ్యాపారులు భారీగా ముందుకొస్తారని ఎక్సైజ్ శాఖ అధికారులు భావించారు. బార్ల దరఖాస్తు స్వీకరణకు గడువు తో ముగిసింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 183 బార్లకు ఎక్సైజ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయగా, లెక్కలు ఇలా ఉన్నాయి.కృష్ణాజిల్లాలో ఓపెన్ కేటగిరీలో 39, గీత కార్మికులకు నాలుగు బార్లను కేటాయించారు. ఆ జిల్లాలో మొత్తం 43 బార్లను నోటిఫై చేశాడు. కృష్ణాజిల్లాలో 39 ఓపెన్ కేటగిరీ బారుల్లో 26 బార్లకు 112 మంది ధరావత్తు చెల్లించి దరఖాస్తులను అందజేశారు. నాలుగు రిజర్వేషన్ బార్లకు 39 దరఖాస్తులు అందాయి. రిజర్వేషన్ కేటగిరీ బార్లకు పూర్తిస్థాయిలో పోటాపోటీగా దరఖాస్తులు వచ్చాయి. ఓపెన్ కేటగిరీ బార్లకు మాత్రం ఈస్థాయిలో దరఖాస్తులు రాలేదు. రిజర్వేషన్ కేటగిరీలోని ఒక్కో బార్‌కు పది దరఖాస్తులు అందాయి. ఓపెన్ కేటగిరీలో ఎన్టీఆర్ జిల్లాలో 60, కృష్ణాజిల్లాలో 26 బార్లకే నాలుగేసి దరఖాస్తులు వచ్చాయి.ఎన్టీఆర్ జిల్లాలోని 130 బార్లను ఓపెన్ కేటగిరీకి, పది బార్లను గీత కార్మికులకు కేటాయించారు. మొత్తం 140 బార్లను నోటిఫై చేశారు. 130 ఓపెన్ కేటగిరీలో ఉన్న బార్లకు మొత్తం 524 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. 126 బార్లకు దరఖాస్తుదారులు ముందుకొచ్చారు. మొత్తం 60 బార్లకు 255 మంది రూ.5 లక్షల ధరావత్తు, రూ.10 వేల ఫీజు చెల్లించి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించారు. గీత కార్మికులకు కేటాయించిన పది బార్లకు 104 దరఖాస్తులు వచ్చాయి.

# సగానికి తగ్గిన టమోటా ధర..
# కిలో ఎంతంటే..



మదనపల్లె(చిత్తూరు)ఆగస్టు30(సందేశం టైమ్స్): మదనపల్లె టమోటా మార్కెట్‌కు అనంతపురం టమోటా మార్కెట్ దెబ్బతీస్తోంది. గత పది రోజులుగా మదనపల్లె మార్కెట్‌కు విక్రయానికి వస్తున్న టమోటా 80 శాతం తగ్గిపోగా, ధరలు కూడా సగానికి సగం తగ్గిపోయాయి. దీంతో రైతులు బేర్ మంటున్నారు. నిత్యం 1500 టన్నుల టమోటా విక్రయానికి వస్తున్న పరిస్థితి నుంచి నేడు కేవలం నిత్యం 90 టన్నుల టమోటా మాత్రమే విక్రయానికి వస్తుండటం చూస్తే మదనపల్లె మార్కెట్ ఎంత అధ్వాన స్థితికి దిగజారిందో.. తద్వారా మార్కెట్ వార్షిక ఆదాయంపై పెద్ద దెబ్బపడుతోంది.దేశంలోనే అతి పెద్ద టమోటా మార్కెట్‌గా పేరొం దిన మదనపల్లె దినదిన ప్రవర్ధమానం కాకుండా దినదినం తిరోగమనంలోకి పడిపోతోంది. 11 ఎకరాల విస్తీర్ణం వున్న మార్కెట్ ఇరుకుగా మారిపోవడం, లారీ యూనియన్ల మధ్య సమ స్యలు, టమోటా లోడింగ్, అన్‌లోడింగ్, జాక్‌పాట్ విధానం, క్రేట్లకు బాడుగ తీయడం, ముఖ్యంగా ఉదయం మార్కెట్‌కు వచ్చిన రైతులకు టమోటా ట్రేడర్స్ సాయంత్రం వరకు టమోటా బిల్లులకు డబ్బులు చెల్లించకోవడం వెరసి మదనపల్లె మార్కెట్ దినదినం అథోగతి పాలవుతోంది. దీంతో టమోటా సీజన్ ముగియకనే ఇక్కడికి ప్రతిరోజు 1500 టన్నులు నుంచి నేడు 90 టన్నుల వరకు మాత్రమే విక్రయాలకు పడి పోయాయి. ఈ దెబ్బకు ఇక్కడి టవోటా ధరలు కూడా సగానికి సగం పడిపోతున్నాయి. %గత రెండు నెలలుగా మదనపల్లె మార్కెట్‌లో టమోటా ధరలు నిలకడగానే సాగాయి. కాని నాలుగు రోజులుగా ధరలు ఒక్కసారిగా సగానికి సగం పడిపోయాయి. గత జూన్, జూలై నెలలు, ఆగస్టు 22వ తేది వరకు మదనపల్లె మార్కెట్‌లో టమోటా గరిష్టంగా కిలో రూ.50 పలుకగా, కనిష్టగా కిలో రూ.20 పలికాయి. ఈ ధరలు పలికిన సమయంలో రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు కాస్త లాభాలు కళ్ల చూసారు. కాని ఆగస్టు 22వ తేది నుంచి మదనపల్లె మార్కెట్‌లో టమోటా ధరలు ఒక్కసారిగా పతనం అవుతు న్నాయి. గరిష్ట ధర కిలో రూ. 50 నుంచి రూ.44, రూ.36, రూ.26కు పడిపోయాయి.

# అధికారులు మొద్దునిద్ర వీడండి..
# కాంగ్రెస్ సర్కార్‌పై పత్తి రైతు ఆగ్రహం



వరంగల్:ఆగస్టు30(సందేశం టైమ్స్):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న యూరియా కొరతపై రాష్ట్ర రైతాంగం మొత్తం కాంగ్రెస్ సర్కార్‌పై అసహనం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు రైతులు వివిధ రూపాల్లో వారి ఆవేదనను.. తెలుపుతున్నారు. కొందరు రైతులు ఆత్మహత్యాయత్నానికి కూడా పాల్పడినా ఘటనలు మనం చూస్తున్నాం. యూరియా దుకాణాల ముందు.. రోజుల తరబడి నిల్చున్న యూరియా దొరికని పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసిన పంట చెడిపోతే తమకు చావే శరణమని గుండెలు బాదుకుంటున్నారు. ఈ క్రమంలో ఓ రైతు కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో నిరసన తెలిపారు. యూరియా కొరత సమస్య కొనసాగుతోంది. అక్కడక్కడా సరఫరా జరుగుతున్నా.. సరిపడా నిల్వలు అందుబాటులో లేక రైతుల అవసరం తీరడం లేదు. వరంగల్ జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పర్వతగిరి మండలం ఏబీ తండాలో రేవంత్ సర్కార్‌పై రైతు భూక్య బాలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా దొరక్క విసుగెత్తి పత్తి చేనుని పీకిపారేశాడు. రైతు బాలు అతని కుటుంబ సభ్యులు కలిసి చేనును పీకేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మొద్దునిద్ర వీడి యూరియా కొరత తీర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# జంట జలాశయాలకు భారీగా వరద



హైదరాబాద్:ఆగస్టు30(సందేశం టైమ్స్):గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు జంట జలాశయాలకు భారీగా వరదనీరు చేరుతుంది. ఎగువ నుంచి వరదనీరు వచ్చి హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాల్లో చేరుతుంది. ఉస్మాన్‌సాగర్ సామర్థ్యం మొత్తం 1790 అడుగులు కాగా, ప్రస్తుతం 1789.25 అడుగలకు చేరింది. దాంతో 2704 క్యూసెక్కుల నీటి దిగవనకు విడుదల చేస్తున్నారు. ఇక హిమాయత్‌సాగర్ 1763.50 సామర్థ్య అడుగులు ఉండగా, ప్రస్తుత నీటి మట్టం 1762 అడుగులకు చేరింది. 2300 క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేశారు. దీంతో మూసీ నదిలో వరదనీరు ఉద్రిక్తంగా ప్రవహిస్తుంది.ఇటీవల కొంత వరద ఉధృతి తగ్గడంతో సర్వీస్ రోడ్డును ఓ పక్కన రోజంతా తెరచి ఉంచారు. సాయంత్రం వరద పెరగడంతో రెండు పక్కల సర్వీస్ రోడ్లను మూసివేశారు. నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌వైపు ఉన్న సర్వీస్ రోడ్డును మూసివేసి రాకపోకలను ఆపేశారు. మంచిరేవుల, నార్సింగ్ మధ్య ఉన్న కాజ్‌వే పై మార్గాన్ని పూర్తిగా క్లోజ్ చేశారు. దీంతో ఆ రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. %ఈ సర్వీస్ రోడ్డు ప్రాంతాలను సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, రాజేందర్‌నగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాగా, గండిపేట జలాశయం నుంచి దిగువనకు వరద ఉధృతి తగ్గడంతో నార్సింగ్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్-18ఏ వద్ద సర్వీస్ రోడ్డును తిరిగి తెరిచారు. రాత్రి 9 గంటల సమయంలో రెండు వైపులా సర్వీస్ రోడ్లపై వాహనాల రాకపోకలకు అనుమతించారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య



హైదరాబాద్ సిటీ/దిల్‌సుఖ్‌నగర్/ఊర్కొండఆగస్టు30(సందేశం టైమ్స్): వివాహేతర సంబంధాల వ్యవహారం మరో ప్రాణం తీసింది. ఓ మహిళ ప్రియుడితో కలిసి భర్తను గొంతు నులిమి, డంబెల్‌తో తలపై బాది హత్య చేసింది. ఎవరితోనో గొడవపడి వచ్చి పడుకున్నాడని.. నిద్రలోనే చనిపోయాడని నాటకం ఆడింది. కానీ పోలీసుల విచారణలో దొరికిపోయింది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో రాత్రి ఈ దారుణం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం మాదారం గ్రామానికి చెందిన జల్లెల శేఖర్ (40)కు రంగారెడ్డి జిల్లా వెల్దండ మండలం కుప్పగుండ్లకు చెందిన చిట్టి (33)తో 2009లో వివాహం జరిగింది. వారికి కూతురు(14), కుమారుడు(12) ఉన్నారు. బతుకుదెరువు కోసం వారు సరూర్‌నగర్‌లోని కోదండరామ్‌నగర్‌కు వలసవచ్చారు. శేఖర్ కారు డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. చిట్టి వస్త్రాల దుకాణంలో పనిచేస్తోంది. వారి కుమార్తె ప్రభుత్వ హాస్టల్‌లో ఉండగా, కుమారుడు తల్లిదండ్రుల ఉంటూ స్థానిక పాఠశాలలో చదువుతున్నాడు.చిట్టికి స్థానికంగా ఉండే హరీశ్ అనే యువకుడితో పరిచయం ఏర్పడి, వివాహేతర సంబంధానికి దారితీసింది. అయితే భార్య ప్రవర్తనలో మార్పురావడం, నగలు, ఇతర వస్తువులు కొనుగోలు చేస్తుండటంతో శేఖర్‌కు అనుమానం వచ్చి నిలదీశాడు. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భర్త అడ్డుతొలగించుకోవాలని చిట్టి ప్రణాళిక వేసింది. రాత్రి కుమారుడిని గణేశ్ మండపం వద్ద స్నేహితులతో కలసి నిద్రపొమ్మని పంపింది. అర్ధరాత్రి తర్వాత ప్రియుడు హరీశ్‌ను ఇంటికి పిలిచింది. ఇద్దరూ కలసి నిద్రపోతున్న శేఖర్‌ను గొంతు నులిమి చంపారు. చనిపోయాడో లేదోనన్న అనుమానంతో ఇంట్లో ఉన్న డంబెల్‌తో అతడి తలపై మోదారు. తర్వాత హరీశ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఉదయమే చిట్టి డయల్ 100కు ఫోన్ చేసింది. తన భర్త రాత్రి ఎవరితోనో గొడవపడి వచ్చి నిద్రపోయాడని, ఉదయం చూస్తే చనిపోయి ఉన్నాడని చెప్పింది. పోలీసులు ఘటనా స్థలంలో పరిస్థితిని పరిశీలించి, చిట్టి తీరుపై అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్టు ఆమె బయటపెట్టడంతో ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు.

# బడికి పోదామంటే భయం.. భయం..




హైదరాబాద్:ఆగస్టు30(సందేశం టైమ్స్): బడికి వెళదామంటే కుక్కల భయం, దీంతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించకుండా ఇంటికే పరిమితం చేస్తున్నారు. అడ్డగుట్టలోని ప్రభుత్వ స్కూలు ఎదురుగా గుంపులు గుంపులుగా ఉన్న కుక్కలు రోడ్లపైనే కాపు కాస్తున్నాయి. బడికి వచ్చే విద్యార్థులను కరుస్తుండడంతో భయానక పరిస్థితి ఏర్పడింది. కుక్కల్ని పట్టుకెళ్లేందుకు జీహెచ్ఎంసీ సిబ్బంది ఎవరూ రావడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఫోన్ ద్వారా సిబ్బందికి ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదు.అడ్డగట్ట ప్రభుత్వ స్కూలు ఎదురుగా మారేడుపల్లి తహసిల్దార్ కార్యాలయం, శాస్త్రినగర్ లంబాడిబస్తీలో కుక్కల బెడద కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి అయిందంటే చాలు.. ఈ ప్రాంతంలో కుక్కల భయంతో పిల్లలు బయటికి వెళ్లలేని పరిస్థితి. రోడ్డుపైనే వచ్చిపోయే వాళ్లను కరుస్తున్నాయి. జీహెచ్ఎంసీ సిబ్బంది కుక్కలను పట్టేందుకు నెల రోజుల క్రితం వీధుల్లోకి వచ్చి కుక్కలు ఎక్కడా లేవని తిరిగి వెళ్లిపోయారు. %కొందరు పిల్లలైతే బడికి పంపించకుండా ఇంటి వద్దే ఉంచూతు తల్లిదండ్రులు పనికి వెళ్లిపోతున్నారు. కుక్క కరిస్తే బొడ్డు చుట్టూ ఇంజెక్షన్లు తీసుకోవాలని, అవి కరిస్తే చనిపోతున్నారంటూ చాలామంది భయాందోళనకు గురవుతున్నారు. శాస్త్రీనగర్‌లో ఆరేళ్ల బాలుడు, ప్రభుత్వ స్కూలు ముందు ఆరవ తరగతి చదువుతున్న బాలు డు, లంబాడిబస్తీలో ఓ వృద్ధుడిని కుక్క కాటు వేయడంతో ఆస్పత్రి పాలయ్యారు.

# ముసారాంబాగ్ బ్రిడ్జి బంద్..



హైదరాబాద్:ఆగస్టు30(సందేశం టైమ్స్): జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ గేట్లను ఎత్తడంతో పాటు ట్యాంక్‌బండ్ (హుస్సేన్‌సాగర్) నుంచి నీటిని విడుదల చేయడంతో ఉదయం నుంచి మూసీలో వరద ఉధృతి పెరిగింది. దీంతో ముసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బ్రిడ్జిని తాత్కాలికంగా మూసివేసినట్లు మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. వాహనదారులు, పాదచారుల రాకపోకలు జరగకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. వాహనాలను గోల్నాక బ్రిడ్జి మీదుగా మళ్లిస్తున్నారు. దీంతో బ్రిడ్జిపై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగింది.మూసీలో వరద ప్రవాహం పెరిగినప్పటికీ చాదర్‌ఘాట్ కాజ్ వే బ్రిడ్జిపై వరద ప్రవాహం ప్రభావం అంతగా కనిపించలేదు. బ్రిడ్జి కింద నుంచే వరద ప్రవహిస్తుండడంతో చాదర్‌ఘాట్ మూసానగర్, కమల్‌నగర్ బస్తీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

# సీఎస్‌సీల్లో అవినీతి దందా..
# చందానగర్ బాగోతంతో చర్చనీయాంశం

హైదరాబాద్ సిటీ:ఆగస్టు30(సందేశం టైమ్స్): జీహెచ్ఎంసీ నగదు స్వీకరణ ఆగడం లేదు. సూపర్ స్ట్రక్చర్స్ పన్ను పేరిట జరుపుతున్న నగదు చెల్లింపులు సిబ్బందికి అక్రమార్జన వనరుగా మారుతున్నాయి. చందానగర్ సర్కిల్‌లోని సీఎససీలో బహిర్గతమైన బాగోతంతో ఇతర కేంద్రాల్లో పరిస్థితి ఏంటన్న చర్చ మొదలైంది. కొందరు బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, సీఎససీల్లోని సిబ్బంది నగదును సొంతానికి వాడుకున్నట్టు గుర్తించారు. ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, ఎల్‌బీనగర్ జోన్ల పరిధిలో ఈ తరహా అక్రమాలు బహిర్గతమయ్యాయి. దీంతో ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుము ఆన్‌లైన్‌లో మాత్రమే చెల్లించాలని నిర్ణయించారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఈ విధానం అమలులోకి తీసుకువచ్చాంజీహెచ్ఎంసీ ప్రధాన, జోనల్, సర్కిల్ కార్యాలయాల్లోని భవనాల్లో సీఎససీ కేంద్రాలున్నాయి. ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుము, సంస్థకు చెందిన వాణిజ్య సముదాయాల్లోని దుకాణాలు, మునిసిపల్ మార్కెట్లు అద్దెల చెల్లింపు వంటి సేవలు ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయి. ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముకు సంబంధించి నగదు చెల్లింపులకు అవకాశం లేదు. నోటరీ/వివాదాస్పద భూముల్లోని నిర్మాణాలకు సూపర్ స్ట్రక్చర్ ట్యాక్స్, ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్నును నగదు ద్వారా చెల్లించే అవకాశం పలు సీఎససీల్లో ఉంది.దీనినే చందానగర్‌లోని కంప్యూటర్ ఆపరేటర్ దుర్వినియోగం చేశారు. వసూలైన రూ.56 లక్షలను ఏడాదిన్నరగా సొంతానికి వాడుకున్నారు. సదరు ఆపరేటర్ డబ్బు చెల్లించిన అనంతరం విషయం బయటకు వచ్చింది. ఈ నేపథ్యంలో ఆమె ఒక్కరే నగదు వాడుకున్నారా? ఇతర అధికారులు/ఉద్యోగులకు వాటాలున్నాయా? అన్న కోణంలోనూ అధికారులు విచారణ జరుపుతున్నారు. నగదు రహిత లావాదేవీలు అందుబాటులోకి తీసుకువచ్చినా నగదు ఎందుకు తీసుకుంటున్నారు అన్నది చర్చనీయాంశంగా మారింది.

# ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనుడి హత్య

**బీజాపూర్ జిల్లాలో మావోయిస్టుల చర్య**

**నారాయణపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు హతం**



చర్ల,ఆగస్టు30(సందేశం టైమ్స్):పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నాడన్న నెపంతో మావోయిస్టులు ఛత్తీసగఢ్‌లోని బీజాపూర్ జిల్లా మంకేలి గ్రామానికి చెందిన గిరిజనుడు కొర్సా సురేశ్(27)ను దారుణంగా హత్య చేశారు. సురేశ్ గ్రామంలో కిరాణా షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. సురేశ్ ఇంటికి వెళ్లిన మావోయిస్టులు అతన్ని దారుణంగా కొట్టి, కత్తులతో పొడిచి హత్య చేశారు. ఈ మేరకు అతని కుటుంబసభ్యులు వివరాలను వెల్లడించారు. గడిచిన రెండు రోజుల్లో బీజాపూర్, సుకుమా జిల్లాల్లో ఇద్దరిని మావోయిస్టులు హత్య చేయడం కలకలం రేపుతోంది.లమరోవైపు, నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులున్నట్టు సమాచారం రావడంతో కేంద్ర బలగాలు శుక్రవారం కూబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మాడ్ ఏరియాలో మావోయిస్టులు, కేంద్ర బలగాల మధ్య కాల్పులు జరిగాయని, ఒక మావోయిస్టు చనిపోయాడని ఎస్పీ రాబిన్‌సన్ తెలిపారు.



# క్రీడావార్తలు



## చెంపదెబ్బ వీడియో రిలీజ్..
## లలిత్ మోదీపై శ్రీశాంత్ భార్య ఆగ్రహం

%ఇంటర్నెట్ డెస్క్: హర్భజన్ సింగ్.. శ్రీశాంత్ చెంప ఛెళ్లుమనిపించిన ఘటన తాలూకు వీడియోను ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీ ఇటీవల షేర్ చేసిన విషయం తెలిసింది. జనాలు మర్చిపోతున్న ఈ ఘటనను లలిత్ మోదీ మరోసారి గుర్తు చేయడంతో ఈ అంశం ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. ఈ ఘటనకు సంబంధించి మునుపెన్నడూ చూడని వీడియోను లలిత్ మోదీ షేర్ చేశారు. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ పాడ్ కాస్ట్ సందర్భంగా ఈ వీడియోను పంచుకున్నారు%ఈ ఉదంతంపై శ్రీశాంత్ భార్య భువనేశ్వరి మండిపడ్డారు. పాత గాయాలను మళ్లీ రేపుతున్నారంటూ లలిత్ మోదీ, మైఖేల్ క్లార్క్‌పై మండిపడ్డారు. 'ఇలాంటి పని చేసినందుకు లలిత్ మోదీ, మైఖేల్ క్లార్క్ సిగ్గు పడాలి. మీ పబ్లిసిటీ కోసం 2008 నాటి ఘటనను తవ్వితీస్తారా. శ్రీశాంత్, హర్భజన్ ఇద్దరూ ఈ విషయాన్ని ఎప్పుడో వదిలేశారు. తమ జీవితాల్లో బిజీగా ఉన్నారు. వాళ్లు ఇద్దరికీ చదువుకుంటున్న



పిల్లలు ఉన్నారు. కానీ మీరు పాత గాయాన్ని మళ్లీ రేపే ప్రయత్నం చేశారు. ఇది నిజంగా అమానవీయం, కర్కశం' అని ఫైరైపోయారు. ఈ విషయమై ఆమె మరో పోస్టులో స్పందిస్తూ.. పాత వీడియో మళ్లీ బయటకు రావడం తమ కుటుంబాలను గాయపరిచిందని అన్నారు. ఏ తప్పు చేయని వారి పిల్లలపై కూడా ప్రతికూల ప్రభావం చూపించే ఈ వీడియోను బయటపెట్టినందుకు ఇద్దరిపైనా కేసులు పెట్టాలని అభిప్రాయపడ్డారు. నాటి ఘటన బ్రాడ్ కాస్ట్ కెమెరాకు చిక్కలేదని మైఖేల్ క్లార్క్ ఇంటర్వ్యూలో లలిత్ మోదీ తెలిపారు. తన వ్యక్తిగత సెక్యూరిటీ కెమెరాలో ఈ దృశ్యం రికార్డు అయ్యిందన్నారు. నాటి వీడియోను తాను డిలీట్ చేయలేదని చెప్పారు. శ్రీశాంత్‌పై చేయి చేసుకున్నందుకు హర్భజన్‌సింగ్‌పై ఎనిమిది మ్యాచ్‌ల పాటు నిషేధం విధించినట్టు కూడా తెలిపారు. ఈ ఉదంతంపై హర్భజన్ సింగ్ ఇప్పటికే పలు బహిరంగ వేదికలపై శ్రీశాంత్‌కు క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే.

## హర్భజన్ సింగ్ శ్రీశాంత్ చెంప ఛెళ్లుమనిపించిన ఘటన..
## పాత వీడియోను షేర్ చేసిన లలిత్ మోదీ




ఇంటర్నెట్ డెస్క్: హర్భజన్ సింగ్–శ్రీశాంత్ వివాదం..ఐపీఎల్ తొలి సీజన్‌ను కుదిపేసింది. భారత క్రికెట్ చరిత్రలో అత్యంత సంచలనాత్మక ఘటనల్లో ఇదీ ఒకటి. హర్భజన్ శ్రీశాంత్ చెంప ఛెళ్లుమనిపించడం అందరినీ షాక్‌కు గురి చేసింది. అంతకుముందు వారిద్దరి మధ్య ఏం జరిగిందో తెలియక అందరూ ఆశ్చర్యపోయారు. 2008 నాటి ముంబై ఇండియన్స్, కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ మ్యాచ్ తరువాత జరిగిన ఈ ఘటన ఇప్పటికీ ఏదోక సందర్భంలో ప్రస్తావనకు వస్తూనే ఉంటుంది. అయితే, ఈ ఘటనకు సంబంధించి ఓ అరుదైన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. %ఐపీఎల్ ఫౌండర్, మాజీ చైర్మన్ లలిత్ మోదీ ఈ వీడియోను విడుదల చేశారు. ఎమ్ఐ జెర్సీని ధరించిన హర్భజన్ సింగ్ పంజాబ్ జట్టుకు చెందిన శ్రీశాంత్‌పై చేయిచేసుకున్న వైనం ఈ వీడియోలో స్పష్టంగా కనిపించింది. ఈ ఉదంతంపై మైఖేల్ క్లార్క్ క్రికెట్ పాడ్‌కాస్ట్‌లో లలిత్ మోదీ ఇటీవల మాట్లాడుతూ ఈ ఫుటేజీని అప్పట్లో ప్రసారం చేయలేదని అన్నారు. 'అక్కడ ప్లేయర్లు అందరూ ఉన్నారు. భజ్జీ (హర్భజన్), శ్రీశాంత్ కూడా ఉన్నారు. మ్యాచ్ తరువాత అందరూ కరచాలనం చేసుకుంటున్నారు. ఇంతలో భజ్జీ అకస్మాత్తుగా శ్రీశాంత్ చెంప పగలగొట్టాడు' అని లలిత్ మోదీ తెలిపారు. 'వాళ్లిద్దరినీ ఒక చోట కూర్చోపెట్టి మట్లాడా. భజ్జీకి శిక్ష వేయకతప్పలేదు' అని తెలిపాడు. ఈ ఉదంతంపై హర్భజన్ సింగ్ ఆ తరువాత పలుమార్లు విచారం వ్యక్తం చేశారు. శ్రీశాంత్‌కు బహిరంగ వేదికలపైనా క్షమాపణలు చెప్పారు. తన జీవితంలో మార్చాలనుకుంటున్న ఘట్టం ఏదైనా ఉందీ అంటే అది ఇదేనని పలుమార్లు హర్భజన్ చెప్పుకున్నారు. ఈ ఘటన జరిగి ఏళ్లు గడిచిపోతున్నా ఇప్పటికీ బాధగానే ఉంటుందని ఇటీవల రవిచంద్ర అశ్విన్ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నాడు. తన తండ్రిపై చేయి చేసుకున్న వ్యక్తిగా శ్రీశాంత్ కూతురు తనను భావించడం మనసును తీవ్రంగా గాయపరిచిందని తెలిపారు. ఇప్పటికీ శ్రీశాంత్ కూతురు కనిపించిన ప్రతిసారీ క్షమాపణలు చెబుతానని అన్నాడు.

## దిల్బగ్ సింగ్‌కు రజతం




అహ్మదాబాద్: కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిపలో భారత్‌కు శుక్రవారం మరో రెండు పతకాలు లభించాయి. పురుషుల 94 కేజీల విభాగంలో దిల్బగ్ సింగ్ రజతం సాధించాడు. స్నాచ్‌లో 153 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 189 కేజీల బరువు ఎత్తిన దిల్బగ్ (342 కేజీలు) కేవలం ఒక్క కేజీ తేడాతో ప్రత్యర్థి మొహమ్మద్ సైమీ (మలేసియా, 343 కేజీలు)కి స్వర్ణం కోల్పోయాడు. అలాగే మహిళల 86 కేజీల విభాగంలో వన్షిత వర్మ కాంస్యం సాధించింది. స్నాచ్‌లో 95 కేజీలు ఎత్తిన ఆమె.. క్లీన్ అండ్ జెర్క్‌లో 127 కేజీల బరువు ఎత్తింది. మొత్తంగా టోర్నీలో భారత్ ఖాతాలో ఏడు పతకాలు చేరాయి. 31 దేశాల నుంచి 300 మంది లిఫ్టర్లు పాల్గొంటున్న ఈ టోర్నీ శనివారంతో ముగియనుంది.

## గాఫ్ గర్జన



న్యూయార్క్: ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గి జోరుమీదున్న అమెరికా యువ తార కొకొ గాఫ్.. సొంతగడ్డపై మరో గ్రాండ్‌స్లామ్ టైటిల్ దిశగా దూసుకెళ్తోంది. యూఎస్ ఓపెన్‌లో మూడో సీడ్‌గా బరిలోకి దిగిన గాఫ్ మూడో రౌండ్‌లోకి అడుగుపెట్టింది. క్రొయేషియాకు చెందిన వెకిక్‌తో జరిగిన రెండో రౌండ్ పోరులో గాఫ్ 7-6 (5), 6-2తో విజయం సాధించింది. వెకిక్‌తో మ్యాచ్ మధ్యలో, మ్యాచ్ ముగిశాక గాఫ్ తీవ్ర భావోద్వేగానికిగురై కంటతడి పెట్టుకుంది. తొలి సెట్ ముగింపు దశలో వరుసగా రెండుసార్లు డబుల్ ఫాల్ట్ చేసి సర్వీస్ చేజార్చుకున్న క్రమంలో టవల్ అడ్డం పెట్టుకొని ఏడ్చిన గాఫ్.. మ్యాచ్ ముగిశాక స్టాండ్స్‌లో అమెరికా జిమ్నాస్టిక్స్ స్టార్ సిమోన్ బైల్స్ గురించి మాట్లాడుతూ కన్నీటి పర్యంతమైంది. 'ఎంతో ఒత్తిడిలోనూ ఆరు అంగుళాల బీమ్‌పై సిమోన్ అద్భుతమైన విన్యాసాలు చేస్తూ అందరినీ అబ్బురపరుస్తుంది. ఆమెలాగే జీవితంలో నేను కూడా మంచి, చెడు చూశా. అందుకే కోర్టులో రాకెట్ పట్టుకున్నప్పుడల్లా సిమోన్ స్ఫూర్తితో ముందుకెళుతుంటా' అని గాఫ్ వ్యాఖ్యానించింది. 8వ సీడ్ అనిసిమోవా 7-6 (2), 6-2తో మయాపై, 15వ సీడ్ కసత్కినా 6-2, 4-6, 7-5తో రఖిమోవాపై, రెండుసార్లు విజేత ఒసాక 6-3, 6-1తో హీలీపై గెలిచి మూడోరౌండ్‌కు చేరారు. టామీ పాల్ పోరు.. నాలుగున్నర గంటలు: పురుషుల సింగిల్స్‌లో 14వ సీడ్ టామీ పాల్ తన ప్రత్యర్థిని ఓడించేందుకు నాలుగున్నర గంటల పాటు పోరాడాడు. ఐదు సెట్లపాటు సాగిన ఈ పోరులో పాల్ 7-6(6), 6-3, 5-7, 5-7, 7-5తో నూనో బోర్గెసను ఓడించి మూడో రౌండ్ చేరాడు. మరో రెండోరౌండ్ పోరులో యానిక్ సినర్ 6-3, 6-2, 6-2తో అలెక్సీ పాప్‌రిన్‌ను ఓడించాడు. మూడో సీడ్ జ్వెరెవ్ 6-4, 6-4, 6-4తో ఫెర్న్‌లీపై నెగ్గగా.. సిట్సిపాస్ రెండో రౌండ్లోనే ఇంటిబాట పట్టాడు. వెటరన్ స్టార్ వీనస్ విలియమ్స్ సింగిల్స్ తొలిరౌండ్లోనే నిష్క్రమించినా.. డబుల్స్‌లో మాత్రం శుభారంభం చేసింది. వీనస/లైలా ఫెర్నాండెజ్ జోడీ 7-6(4), 6-3తో ఆరో సీడ్ లుడ్మెలా/ఎలెన్ పెరోజ్‌ను ఓడించింది.

## సింధుకు నిరాశ

పారిస్: ప్రీక్వార్టర్ ఫైనల్లో రెండో సీడ్ వాంగ్ జి యీని వరుస గేముల్లో చిత్తు చేయడంతో..భారత స్టార్ పీవీ సింధు ప్రపంచ చాంపియన్‌షిపలో ఆరో పతకం సాధిస్తుందని భావించారు. కానీ సింధుకు నిరాశ తప్పలేదు. శుక్రవారంనాటి హోరాహోరీ క్వార్టర్‌ఫైనల్లో భారత షట్లర్ ఓటమి పాలైంది. పుత్రి కుసుమ వర్దని (ఇండోనేసియా)తో జరిగిన రౌండ్-8 పోరులో సింధు 14-21, 21-13, 16-21తో పరాజయం చవిచూసింది. అంతకుముందు జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో కపిల/క్రాస్టో ద్వయం 15-21, 13-21తో వరుస గేముల్లో వరల్డ్ నెం.4 మలేసియా జోడీ చెన్ టాంగ్/తో ఈ వీ చేతిలో ఓడిపోయింది. 23 ఏళ్ల వర్దనితో మ్యాచ్‌లో కీలకమైన తరుణాల్లో సింధు తడబాటుకు



లోనైంది. తొలి గేమ్‌లో విరామానికి 11-7తో నిలిచిన కుసుమ 18-9 తిరుగులేని ఆధిక్యంలో నిలిచి, అదే జోరులో గేమును చేజిక్కించుకుంది. కానీ రెండో గేములో నెట్ ఆటతోపాటు తనదైన శైలి స్మాష్‌లతో పీవీ ముందంజ వేసింది. ఆపై 16-6తో ఆధిక్యం ప్రదర్శించిన సింధు 21-13తో గేమును సొంతం చేసుకుని పోటీలోకి వచ్చింది. ఇక నిర్ణాయక మూడో గేములో ఇద్దరూ తగ్గేదెలే అనేలా ఆడడంతో 7-7, 8-8, 9-9తో స్కోరు సమమై ఉత్కంఠ పెరిగిపోయింది. ఈ తరుణంలో సింధు తప్పిదాలను సద్వినియోగం చేసుకున్న వర్దని 15-11తో ఆధిక్యంలోకి వెళ్లింది.

## తలైవాస్ శుభారంభం



సొంతగడ్డపై జరుగుతున్న ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)ను విజయంతో ప్రారంభించాలనుకున్న తెలుగు టైటాన్స్‌కు నిరాశే ఎదురైంది. ఇక్కడి రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం మొదలైన లీగ్‌లో టైటాన్స్ జట్టుకు తమిళ్ తలైవాస్ ఝలకిచ్చింది. హోరాహోరీగా సాగిన తొలి మ్యాచ్‌లో తలైవాస్ 38-35 స్కోరుతో తెలుగు టైటాన్స్‌పై విజయం సాధించింది. స్టార్ రైడర్ అర్జున్ దేశ్వాల్ సూపర్ 10, కెప్టెన్ పవన్ సెహ్రావత్ 9 పాయింట్లు స్కోరు చేసి తలైవాస్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఇక, ఆతిథ్య టైటాన్స్ జట్టు తరఫున భరత్ హుడా తొమ్మిది పాయింట్లతో రాణించాడు. అనంతరం పుణెరి పల్టన్, బెంగళూరు బుల్స్ జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో తొలుత 32-32తో స్కోర్లు సమమయ్యాయి. దీంతో ఫలితం కోసం నిర్వహించిన టైబ్రేకర్‌లో పుణెరి జట్టు 6-4తో విజయం సాధించింది. అంతకుముందు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక అతిథిగా హాజరై లీగ్‌ను ప్రారంభించారు. ఆరంభ వేడుకల్లో హాకీ మాజీ కెప్టెన్ ధన్‌రాజ్ పిళ్లే, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ, అంతర్జాతీయ అథ్లెట్ యర్రాజీ జ్యోతి, కబడ్డీ దిగ్గజం పర్దీప్ నర్వాల్, పారాలింపిక్స్ పతక విజేత యోగేష్ కథూనియా పాల్గొన్నారు.

# బిజినెస్



## బంగారం ధరల్లో మళ్లీ పెరుగుదల.. నేటి రేట్స్ ఇవీ




ఇంటర్నెట్ డెస్క్: భారత్‌లో బంగారం ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. పండుగ సీజన్‌తో పాటు అంతర్జాతీయ పరిణామాలు కూడా బంగారం ధరలకు రెక్కలొచ్చేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా పెరిగి రూ.1,03,320కు చేరుకుంది ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.94,710, 18 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.77,490గా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,800కు చేరుకుంది. ప్లాటినం ధర కూడా స్వల్పంగా పెరిగి రూ.38,160కు చేరింది.%దేశంలో పండుగ సీజన్‌తో పాటు భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనా బంగారం ధరలు పెరిగేలా చేస్తున్నాయని స్టాక్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

## ఏఐ సరికొత్త కామధేనువు



న్యూఢిల్లీ: రిలయన్స్ జియోతో దేశ టెలికాం రంగంలో సంచలనం సృష్టించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) మరో సంచలనానికి సిద్ధమవుతోంది. దేశంలో ప్రతి చోట, ప్రతి ఒక్కరికీ కృత్రిమ మేధ (ఏఐ) సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. ఇందుకోసం రిలయన్స్ ఇంటలిజెన్స్ పేరుతో ప్రత్యేక అనుబంధ కంపెనీని ఏర్పాటు చేసింది. శుక్రవారం కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో ఆర్ఐఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ముకేశ్ అంబానీ ఈ విషయం వెల్లడించారు. 'జియో ద్వారా దేశంలో ప్రతి చోట, ప్రతి ఒక్కరికీ డిజిటల్ సేవలను చేరువ చేశాం. ఇప్పుడు అదే తరహాలో రిలయన్స్ ఇంటలిజెన్స్ ద్వారా దేశంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి చోటా ఏఐ సేవలు అందిస్తాం' అన్నారు. ఏఐ కామధేనువులా తమ వ్యాపార విస్తరణకు తదుపరి చోదక శక్తి కాబోతోందని ముకేశ్ అంబానీ ప్రకటించడం విశేషం.మెటా, గూగుల్‌తో జట్టు: అంతర్జాతీయ టెక్ దిగ్గజాలతోనూ రిలయన్స్ చేతులు కలుపుతోంది. ఏఐ సేవల కోసం ఫేస్‌బుక్ మాతృసంస్థ 'మెటా'తో కలిసి ఒక జాయింట్ వెంచర్ (జేవీ) కంపెనీని ఏర్పాటు చేసింది. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బెర్గ్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఈ జేవీలో తొలుత ఇరు సంస్థలు రూ.10 కోట్ల డాలర్ల (రూ.855 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ జేవీ ద్వారా కంపెనీలు, ప్రభుత్వానికి అవసరమైన ప్రత్యేక ఏఐ సేవలను అభివృద్ధి చేస్తారు. ఇందుకోసం మెటాకు చెందిన ఓపెన్‌సోర్స్ ఎల్ఎల్ఏఎంఏ మోడల్స్‌ను ఉపయోగిస్తామని జుకర్‌బర్గ్ తెలిపారు. మరోవైపు గూగుల్‌తో కలిసి గుజరాత్, జామ్‌నగర్ ప్రాంతంలోని తన వ్యాపార అవసరాల కోసం ప్రత్యేక క్లౌడ్ రీజియన్ ఏర్పాటు చేయబోతున్నట్టు అంబానీ ప్రకటించారు.జియో నుంచి స్మార్ట్ గ్లాసెస్: జియో ఫ్రేమ్స్ పేరుతో జియో స్మార్ట్ గ్లాసెసలోకి ప్రవేశించింది. ఆర్ఐఎల్ ఏజీఎంలో రిలయన్స్ జియో చైర్మన్ ఆకాశ్ అంబానీ ఈ స్మార్‌గ్లాసెసను ఆవిష్కరించారు. ఈ గ్లాసెస్ ద్వారా చేయి పెట్టకుండానే ఏఐ వాయిస్ అసిస్టెంట్ 'రియా' సాయంతో అన్ని భారతీయ భాషల్లో ఫోన్ కాల్స్, మ్యూజిక్, వీడియో రికార్డింగ్స్ వంటి పనులు చేసుకోవచ్చు.జోరుగా రిటైల్ వ్యాపారం: రిలయన్స్ రిటైల్ వ్యాపారం కూడా జోరందుకున్నట్లు ఆర్ఐఎల్ డైరెక్టర్ ఈషా అంబానీ ప్రకటించారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఈ విభాగం రూ.3.3 లక్షల కోట్లకుపైగా వ్యాపారం నమోదు చేసిందని వెల్లడించారు. వచ్చే మూడేళ్లలో రిటైల్ వ్యాపారం ఏటా సగటున 20 శాతం చొప్పున పెరగనుందన్నారు.

## యూపీఐ మార్కెట్లోకి బీఎస్ఎన్ఎల్.. పేటీఎం, ఫోన్‌పే, గూగుల్ పేలకు షాక్ తప్పదా!




భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. చాలా మంది ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి యూపీఐ యాప్‌లను విరివిగా ఉపయోగిస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ యాప్‌లకు పెద్ద సవాలు ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే ప్రభుత్వ టెలికాం కంపెనీ బిఎస్ఎన్ఎల్ (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) తన కొత్త యూపీఐ యాప్ సేవలను ప్రారంభించబోతోంది. దీనికి బిఎస్ఎన్ఎల్ పే అని నామకరణం చేసినట్లు సమాచారం. ఈ సేవలు భీమ్ యాప్ ద్వారా అందుబాటులోకి రానున్నాయి. ఈ యాప్ లో యూజర్లు అన్ని రకాల ఆన్‌లైన్ చెల్లింపులు చేయగలరు. ఇటీవల దీని గురించిన ఆన్‌లైన్ బ్యానర్ వెలువడింది. దీంతో %దీూచీూ% యూపీఐ సేవలు తీసుకువస్తుందని స్పష్టంగా అర్థమైంది.ప్రస్తుతం, కంపెనీ అధికారికంగా పే లాంచ్ తేదీని ప్రకటించలేదు. అయితే, నివేదికల ప్రకారం, ఇది 2025 దీపావళి నాటికి ప్రారంభమవుతందని అంచనా వేస్తున్నారు. మరో ముఖ్య విషయం ఏటంటే దీని కోసం ప్రత్యేక యాప్ ఉండదు. బదులుగా, ఈ సౌకర్యం %దీూచీూ% సెల్ఫ్ కేర్ యాప్‌లోనే లభిస్తుంది. ప్రస్తుతం సల్ఫ్ కేర్ ఉపయోగిస్తున్న కస్టమర్‌లు కొత్త యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవలసిన అవసరం లేదు.ఆల్-ఇన్-వన్ సేవలు: డిజిటల్ చెల్లింపులు, బిల్లు పేమెంట్లు, రీచార్జ్‌లు ఇలా అనేక సౌకర్యాలు.అతితక్కువ స్థాయిలో ఫీజులు: ఇతర యాప్‌ల కంటే తక్కువ ఛార్జెస్ ఉండే అవకాశం ఉంది.సెక్యూరిటీ హైలైట్: ప్రోటోకాల్ ఆధారంగా ఉండటం వల్ల అధిక భద్రత కలుగుతుంది. లోనే అందుబాటు: వేరే యాప్ డౌన్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు.ఫోన్ పే, గూగుల్ పేలకు గట్టి పోటీ ప్రస్తుతం మార్కెట్‌లో , లాంటి యాప్‌లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వీటికి ప్రత్యామ్నాయంగా %దీూచీూ ్రాఖఎ% వచ్చే అవకాశం ఉండటంతో ఈ రంగంలో పోటీ మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.బీఎస్ఎన్ఎల్ అధికారికంగా విడుదల తేదీని ప్రకటించనప్పటికీ, ఈ దీపావళి (2025) నాటికి %దీూచీూ్రాఖఎ% సేవ అందుబాటులోకి వచ్చే అవకాశముంది. మొదటి విడతలో %దీూచీూ% యూజర్లకే ఈ సౌకర్యం కల్పించే అవకాశముంది. అంతేగాక, ఇటీవలే బీఎస్ఎన్ఎల్ కొన్ని నగరాల్లో 5%+% సిమ్‌లు అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే 5%+% సేవలు ఇంకా ప్రారంభించలేదు. తాజా సమాచారం ప్రకారం, దీపావళి నుంచే బీఎస్ఎన్ఎల్ 5%+% సేవలు ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. ఇది బీఎస్ఎన్ఎల్ యూజర్లకు మరో గుడ్ న్యూస్ కావచ్చు.

## జీఎస్టీ శ్లాబ్స్‌లో మార్పు.. ఫార్మా ఎగుమతి సంస్థలకు కొత్త అవకాశాలు




భారతదేశం నుంచి ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు ఔషధాలు ఎగుమతి అవుతుంటాయి. అందుకే ఇండియాను ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ అని పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు ఇండియా కీలక పాత్ర పోషిస్తుంది. ఇదే సమయంలో భారత ప్రభుత్వం ఒక కొత్త (గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్) విధానాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధపడుతోంది. ఈ మార్పులు చిన్న వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని భారత ఫార్మాస్యూటికల్ ఎగుమతి ప్రోత్సాహక మండలి హెచ్చరిస్తోంది. దీని వల్ల అనేక సవాళ్లు ఎదురవుతాయని అంటోంది.ప్రస్తుతం భారతదేశంలో ఫార్మాస్యూటికల్స్‌కు రెండు విభిన్న రేట్లలో పన్నులు ఉన్నాయి. పూర్తైన ఔషధాలపై 12% ట్యాక్స్, వాటి ఉత్పత్తిలో భాగంగా ఉండే యాక్టివ్ ఫార్మాస్యూటికల్ పై 18% ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. ఆ మధ్య 6% వ్యత్యాసం ఉంది. ఇప్పుడు, ప్రభుత్వం %+ూ% రేట్లను 5%, 18% అని రెండు శ్లాబులుగా తీసుకురావాలని యోచిస్తోంది. ఈ మార్పు అమలైతే, గ్యాప్ మరింత పెరిగి 13%కి చేరుకుంటుంది. దీంతో చిన్న వ్యాపారాలు, ప్రత్యేకంగా %మీఎవీజు%లు నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు.ఈ క్రమంలో జీఎస్టీ మార్పులు అనేక వర్గాల్ని ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు. ప్రత్యేకంగా, ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు సంబంధించిన చిన్న వ్యాపారాలు, ప్రత్యేకంగా ప్రెస్క్రిప్షన్ ఔషధాలను తయారు చేసే కంపెనీలు నష్టపోతాయని ఆయా వర్గాలు అంటున్నాయి.జీఎస్టీ రీఫండ్ వసూళ్లను సాధించాలంటే, పన్ను కట్టిన తర్వాత కొన్ని రోజుల్లో మరొకటి దరఖాస్తు చేయాలి. కానీ, ఎన్నో సందర్భాలలో ఈ పద్ధతులు ఆలస్యం అవుతుంటాయని, తద్వారా పనివేళల్లో డబ్బు తగ్గడం, పన్ను వసూలు చేయడంలో ఆలస్యం అవుతుందన్నారు. దీని ద్వారా వ్యాపారాలకు నగదు ప్రవాహం క్రమంగా తగ్గుతుందని ఆయా వర్గాలు చెబుతున్నాయి. ఈ సమస్యలు పరిష్కరించడానికి ఫార్మెక్సిల్ కొన్ని సూచనలు ఇచ్చింది. ఈ సూచనల్లో ప్రధానమైనది లు, ఫార్ములేషన్ (పూర్తయిన ఔషధాలు)పై రేట్లు సమానంగా ఉంచాలని కోరారు. ఒకే రేటులో %ూూా×ం%, ఫార్ములేషన్ లు ఉంటే ఇన్వర్టెడ్ డ్యూటీ కేటగిరి సమస్యను తగ్గిపోతుందన్నారు. దీని ద్వారా రేట్ల మధ్య తేడా లేకుండా పరిశ్రమకి స్థిరత్వం లభిస్తుందన్నారు.

## జీడీపీ హుషారు.. రూపాయి బేజారు




న్యూఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో (క్యూ1) అంచనాల ను మించి 7.8% వృద్ధి రేటును నమోదు చేసింది. తొలి త్రైమాసికానికి ఇటీవల ఆర్‌బీఐ ప్రకటించిన అంచనా 6.5్న కన్నా ఇది చాలా అధికం. ఇది ఐదు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి. ఆ రకంగా ప్రపంచంలో త్వరితగతిన వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని భారత్ నిలబెట్టుకుంది. గత ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో నమోదైన వృద్ధి రేటు 8.4్న తర్వాత నమోదైన గరిష్ఠ స్థాయి ఇదే. కాగా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో చైనా ఆర్థిక వృద్ధి రేటు 5.2 శాతానికే పరిమితం అయింది. అయితే ఇది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు అమలులోకి రాక ముందు పరిస్థితి. ఇప్పుడు భారత ఉత్పత్తులపై 50్న సుంకాలు అమలులోకి రావడంతో టెక్స్‌టైల్స్ సహా కీలక ఎగుమతి రంగాలు డీలా పడి వృద్ధి అంచనాలను తలకిందులు చేయవచ్చని పరిశీలకులంటున్నారు. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎసఓ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం వ్యవసాయ రంగం క్యూ1లో బలమైన వృద్ధి రేటు నమోదు కావడానికి ఊతం ఇచ్చింది. అలాగే వాణిజ్యం, హోటళ్లు, ఆర్థిక, రియల్ ఎస్టేట్ రంగాలు సహా సేవల రంగం కూడా ఈ వృద్ధికి బాసటగా నిలిచింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006